నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

20 YEARS ANNIVERSARY

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 26-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 72 రూ॥ 6.00


## " భూముల చెర" "నిబంధనలు పాతర"! ఎపిసోడ్-3




# "సోమేశ్ కుమార్"కి "లోకేష్ కుమార్"కి

# "వెంకటస్వామి"తో ఉన్న బంధుత్వం ఏంటి.?



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## కరీంనగర్ వాసికి "షేక్పేట్" లోని 30 ఎకరాల. ["3 వేల కోట్లు"] భూమిని ఎందుకు ధారాదత్తం చేశారు.?

## లేఅవుట్ పర్మిషన్ ఇవ్వడానికి మెమో జారీ చేయవలసిన అవసరం ఏమొచ్చింది.?

## తెలంగాణ రాష్ట్రంలోని అన్ని లేఅవుట్ పర్మిషన్లకు ఇలానే మెమోలు జారీ చేశారా.?

## త్వరలో సెన్సేషనల్ స్టోరి మీ నేటిధాత్రి లో

నిష్పక్షపాత వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం 26-06-2024 పేజీలు : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 20 సంచిక : 72 రూ॥ 6.00


# పల్లెల్లో పచ్చ జెండాలు!



చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888




మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

- ఊరూరా వెలుస్తున్న గద్దెలు!
- తెలుదేశానికి మళ్ళీ ఊపిరులు
- అమరావతి కేంద్రంగా మంతనాలు.
- ముందు జెండాలతో మొదలు.
- త్వరలోనే కమిటీలు.
- పార్టీ పదవుల కోసం తెలుగు తమ్ముళ్ల ఎదురుచూపులు.
- టీఆర్ఎస్ వల్లనే టీడీపీకి ఊపిరి.
- బీఆర్ఎస్ ప్రశ్నించలేదు.
- కేసీఆర్ ప్రశ్నించినా తెలంగాణ ప్రజలు ఇక నమ్మరు.
- టీఆర్ఎస్ ను బీఆర్ఎస్ చేసినప్పుడే హక్కు కోల్పోయింది.
- తెలంగాణలో టీడీపీకి అనుకూల వాతావరణం మొదలైంది.
- **హైదరాబాదులో బలంగా వుంది.**
- ఓ ఐదు జిల్లాలలో ఉనికి బాగానే వుంది.
- భవిష్యత్తులో క్రియాశీలక పాత్రకు అవకాశం వుంది.

## బీజేపీతో కలిసి స్థానిక సంస్థల ఎన్నికలలో పొత్తుకు రెడీ.

హైదరాబాద్,నేటిధాత్రి:

తెలంగాణలో తెలుగుదేశం పార్టీ చాప కింద నీరులా విస్తరిస్తోంది. పైకి పెద్దగా ఫోకస్ కాకపోయినా, ఏపిలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిందో లేదో.. అప్పుడే తెలంగాణ పల్లెల్లో పచ్చ జెండాలు రెపరెపలా డుతున్నాయి. రాత్రికి రాత్రే ఎక్కడిక్కడ తెలుగుదేశం కొత్త గద్దెలు ఏర్పాటు చేశారు. జెండాలు ఎగుర వేస్తున్నా రు. పెద్ద ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తున్నారు. తెలంగా ణలోని చాలా పల్లెల్లో గత వారంలో రోజుల్లోనే ఈ గద్దెల నిర్మాణం, జెండాల ఎగురవేత కార్యక్రమాలు జోరుగా సాగుతున్నాయి. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ తెలుగు దేశం పార్టీని లేకుండా చేయాలని చాలా ప్రయత్నాలు చేశారు. ఆఖరుకు చంద్రబాబు చేసిన పని వల్ల ఓటుకు నోటు కేసు కలిసి వచ్చి, ఉమ్మడి రాజధాని కాస్త అమరావతికి వెళ్లిపోవాల్సివచ్చింది. ఆ తర్వాత ఉద్యమ కారులైనా, తెలంగాణ వాదులైనా తెలుగుదేశం పార్టీని నమ్మడానికి ఇష్టపడలేదు. ఎక్కడ తెలంగాణ ప్రయోజనాలు దెబ్బతింటాయో? అన్న భయం వారిలో ఏర్పడింది. దీనికి తోడు 2014లో కేంద్ర ప్రభుత్వంలో మొదటి క్యాబినేట్ మీటింగ్‌లోనే తెలంగా ణకు చెందిన ఏడు మండలాలు ఏపిలో రాత్రికిరాత్రే కలిపేయడం వంటివికూడా చంద్రబాబుకు వ్యతిరేకతకు కారణమైంది. దానికి తోడు సీలేరు విద్యుత్ కేంద్రం నుంచి తెలంగాణకు విద్యుత్ సరఫరా నిలిపేయడం వంటివి అప్పట్లో సంచనాలుగా మారాయి. కేసిఆర్ చెప్పింది తెలంగాణ సమాజం విన్నది. దాంతో ఇక తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు లేదన్న భావన అందరిలోనే మొదలైంది. కాని హార్డ్ కోర్ తెలుగు దేశం పార్టీ నాయకలు, శ్రేణులు చాల మంది పార్టీ మారేందుకు ఇష్టపడక ఇంకా ఆ పార్టీలో కొనసాగుతున్న వాళ్లు చాలా మంది వున్నారు. ఇప్పటికీ వాళ్లు తెలుగుదేశం నాయకులుగానే చెలామణి అవుతున్నారు. 2014 ఎన్నికల్లో కూడా తెలుగుదేశం పార్టీ 15 అసెంబ్లీ సీట్లు గెల్చుకున్నది. దాంతో కేసిఆర్‌లో అప్పుడే కంగారు మొదలైంది. హైదరాబాద్‌తోపాటు, ఖమ్మం, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలు అప్పటికీ కూడా తెదేపా బలంగానే వుంది. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా 2014లో తెలుగుదేశం పార్టీ నుంచే గెలుపొందడం జరిగింది. కూకట్‌పల్లి నుంచి, జూబ్లీహిల్స్ నుంచి కూడ తెలుగుదేశం గెలిచింది. ఖమ్మం జిల్లాలోనూ తెలుగుదేశం పార్టీ తన ఉనికిని చాటుకున్నది.

**వరంగల్ ఉమ్మడి జిల్లాలోని పాలకుర్తి నుంచి ఎర్రబెల్లి దయాకర్‌రావుకూడా తెదేపా నుంచే పోటీ చేసి గెలిచారు.**

తర్వాత పరిణామాలలో రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. ఎర్రబెల్లి తో పాటు అప్పటి ఎమ్మెల్యేలంతా బిఆర్ఎస్‌లో చేరారు. 2019 ఎన్నికల్లో బిఆర్ఎస్ అంత ప్రచారం చేసినా ఖమ్మంలో తెలుగుదేశం తన ఉనికిని చాటుకున్నది. కాని ఎక్కడా పూర్తిగా తెలుగుదేశం పార్టీ తుడిచిపెట్టుకుపోలేదు. ముఖ్యంగా ఎన్టీఆర్ శత జయంతి ఉత్సవాల మూలంగా మళ్లీ తెలంగాణలో టిడిపి చిగురించడం మొదలైంది. కాకపోతే గత శాసనసభ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ పోటీ చేస్తే ఎంతో కొంత లాభం వుండేది. క్రియాశీలకపాత్ర పోషించే పరిస్ధితి వచ్చేది. బిజేపి, జనసేన, తెలుగుదేశం కూటమి పోటీచేస్తే ఖచ్చితంగా ఆ పార్టీకి మెజార్టీ స్ధానాలు వచ్చేవి. కాని చంద్రబాబు అంత ధైర్యం చేయలేదు. అప్పటికి బిజేపి, తెలుగుదేశం పార్టీకి పొత్తు పొడవలేదు. జనసేన, బిజేపి కలిసి పోటీ చేయడం వల్ల బిజేపి ఆ ఎన్నికల్లో బిజేపికి ఎంతో కొంత లాభమైందనే చెప్పాలి. ఇక ఇప్పుడు ఏపిలో తెలుగుదేశం పార్టీ అదికారంలోకి రావడంతో మళ్లీ తెలుగుదేశం పార్టీకి తెలంగాణలో ఆశలు చిగురించాయి. నాయకులు కూడా కొంత ఉత్సాహంగా వున్నారు. చంద్రబాబు నాయుడు కూడా ఇప్పటికే కొంత మంది తెలంగాణ నేతలతో భేటీ అయినట్లు సమాచారం. మళ్లీ తెలంగానలో ఎన్టీఆర్ భవన్‌కు పూర్వ వైభవం తెద్దామని కూడా చంద్రబాబు చెప్పినట్లు తెలుస్తోంది. దాంతో పైనుంచి వచ్చిన ఆదేశాల మూలంగానే తెలంగాణ పల్లెల్లో పచ్చ జెండాలకు మళ్లీ మంచి రోజులు వస్తాయని శ్రేణులు అనుకుంటున్నారు.

**ఇప్పుడు తెలుగుదేశం పార్టీ తెలంగాణలో ఊపందుకోవడానికి అనేక కారణాలున్నాయి.**

హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిది జనాభా మొత్తం కోటికి పైగా వుంటారు. అందులో తెలంగాణకు చెందని వాళ్లు సుమారు 60 లక్షలుంటారు. ఇతర రాష్ట్రాలనుంచి వచ్చిన వాళ్లు ఓ పదిలక్షల మంది వరకు వుంటారు. ఏపికి చెంది ఎప్పుడో స్ధిరపడినవారితోపాటు, గత ఇరవై ఏళ్ల నుంచి స్ధిరపడుతూ వచ్చిన వారు కనీసం 30లక్షల మందికి పైగా వుంటారు. కూకట్ పల్లి నుంచి మొదలు, జూబ్లీహిల్స్, బంజారహిల్స్, కుత్బుల్లాపూర్, మణికొండ ఇలా అనేక ప్రాంతాల్లో కొన్ని వేల కుటుంబాలు స్ధిరపడి వున్నారు. కాని వారి మూలాలన్నీ ఏపిలోనే వున్నాయి. ఇక నగర శివారు ప్రాంతాలైన ఉప్పల్,తోపాటు దిల్‌షుక్‌నగర్, కొత్తపేట నుంచి మొదలు హయత్ ప్రాంతాలలో కూడా పెద్దఎత్తున ఏపి ప్రజలు స్ధిరపడి వున్నారు. వాళ్లంతా తెలుగుదేశం పార్టీకి అభిమానులుగావుంటారు. ఈ ఎన్నికల్లో ఏపిలో తెలుగుదేశం పార్టీ కూటమి ఘన విజయానికి తెలంగాణ నుంచి ఏపికి వెళ్లి ఓటు వేసిన వారి వల్లనే సాధ్యమైందనేది అందరూ అంటున్న మాట. తెలంగాణ పల్లెల్లో వున్న తెలుగుదేశం శ్రేణులకు, జిహెచ్ఎంసి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలోని ప్రజల మద్దతు తోడైతే తెలంగాణలో టిడిపికి మళ్లీ పూర్వవైభవం రావడం పెద్ద సమస్య కాదు. అయితే తెలంగాణలో టిడిపి ఉనినికి పెరిగినా, క్రియాశీలక శక్తిగా మారే తరుణం ఆసన్నమౌతున్నా బిఆర్ఎస్ ప్రశ్నించేస్ధితిలోలేదు. అసలు బిఆర్ఎస్‌కు ఆ హక్కు కూడా లేకుండాపోయింది. ఎప్పుడైతే టిఆర్ఎస్ పార్టీని బిఆర్ఎస్‌గా మార్చారో అప్పుడే కేసిఆర్ ప్రశ్నించే అవకాశాన్ని కోల్పోయారు. తెలంగాణలో ఏపి రాజకీయాలను అడ్డుకోవాలన్న ప్రశ్న ఉత్పన్నం కాకుండాపోయింది. ఒక వేళ తెలంగాణ ప్రయోజనాలు అంటూ మళ్లీ కేసిఆర్ సెంటిమెంటు రగిలించాలని చూసినా ప్రజలు నమ్మడానికి సిద్దంగా లేరు. టిఆర్ఎస్‌ను బిఆర్ఎస్‌గా మార్చినప్పుడే తెలంగాణ ప్రయోజనాలు కేసిఆర్‌గాలికి వదిలేశారని చెప్పాలి.

**ఒకప్పుడు తెలంగాణ వస్తే అంతకు మించిన ఆనందం నా జీవితంలో ఏదీ వుండదన్నాడు.**

తెలంగాణ వస్తే తెలంగాణకు కాపాల కక్కలాగా వుంటానన్నాడు. తెలంగాణకు మొదటి మఖ్యమంత్రి దళితుడే అన్నాడు. ఇలా చెప్పి, చెప్పి ప్రజలను నమ్మించిన కేసిఆర్ రెండుసార్లు అధికారంలోకి వచ్చిన తర్వాత ఆయనకు కేంద్ర రాజకీయాలపై మోజు పెరిగింది. తన స్ధాయికి ముఖ్యమంత్రి పదవి కాదు, ప్రధాని కావాలని కలలు గన్నాడు. కేంద్రంలో చక్రంతిప్పాలనుకున్నాడు. తన అతి తెలివితో దేశమంతా కదిలిస్తానని కలలు గన్నాడు. కాని కుదరలేదు. తెలంగాణ ప్రజలే కేసిఆర్‌ను ప క్కన పెట్టాడు. తెలంగాణ ప్రజలనే కలవలేని నాయకుడు, దేశ రాజకీయాలను కదలిస్తానడాన్ని నవ్వుకున్నారు. ఇక తెలంగాణ ప్రయోజనాలను పక్కన పెట్టిన నీతో మాకేం పనిలేదని వద్దనుకున్నారు. 1999లో ఒకసారి కేంద్రంలో చక్రంతిప్పే అవకాశం ఏపి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వచ్చింది. అయినా ఆయన జాతీయ రాజకీయాలకన్నా, తెలుగు నేల ప్రయోజనాలే ముఖ్యమన్నాడు. ఇంత కాలానికి మళ్లీ జాతీయ రాజకీయాల్లో కీలక భూమిక పోషించే అవకాశం వచ్చినా ఏపి ప్రయోజనాలే ముఖ్యమన్నారు. ఇదీ ఒక నాయకుడిని నిబద్దత. తెలంగాణ గోసపడుతోంది. తెలంగాణ ఆగమౌ తోంది. తెలంగా ణ, ఆంద్రా నాయకుల వల్ల దోచుకోవడుతోంది. తెలంగాణలో తెలంగాణ ప్రజలు ద్వితీయ శ్రేణి పౌరులుగా చూడబడుతు న్నారని తెలంగాణ ప్రజలను రెచ్చగొట్టి తెలంగాణ ఉద్యమం చేపట్టి, సాదించి కేసిఆర్ ఉద్దరించిందేమీ లేదు. అందుకే కేసిఆర్ జూటా మాటలని ప్రజలు తెలుసుకున్నారు. తన ప్రాణమున్నంత వరకు తెలం గాణ ప్రయోజనాలే ముఖ్యమని చెప్పి, పదేళ్ల పదవిలో కూర్చోవడంతో, పెద్ద పదవి ప్రధాని కావాలన్న దూరాశ పెంచుకొని, తెలంగాణ ప్రజలను దూరం చేసుకున్న మూర్ఖుడు కేసిఆర్. ఎన్ని సంవత్స రాలైనా, ఎలాంటి అవకాశం వచ్చినా తెలుగు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని చెప్పిన చంద్రబాబు ముందు కేసిఆర్ ఎప్పుడూ దిగదుడుపే. . అందుకే తెలంగాణ ప్రజలు కూడా తెలుగుదేశం పార్టీని ఆహ్వానించేందుకు సిద్దంగానేవున్నారు.

నిఖార్సయిన వార్తల నిజరూపం

# నేటిధాత్రి ®

20 YEARS ANNIVERSARY

వసంతాల అక్షరోద్యమం

TELUGU DAILY

Scan QR to hear and read this news in our Netidhatri

Wednesday 26-6-2024 Pages : 10 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | Vol: 20 Issue: 66 Rs 6.00




# Burial Ground Is Not Also Spared !



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

- Who helped in occupation of burial land?
- Officials came and removed some metal sheets in shed and went away
- All this process looks like drama
- Who are violating the CMO instructions
- Who are behind the realtors?
- Who are coming down in greed for money?
- Even in the site of Goddess temple also doing the same
- There also realtors dominating the scene
- Some people are helping to grab the government lands
- There are making small place also unavailable to performe puja
- Now there is no place for 'Jatara' continue to held since 7 decades
- There is no place for offer 'Bonalu' to Goddess.

HYDERBAD,NETIDHATHRI:

Real estate business in Telangana State Capital Hyderabad is now reached to a stage of occupying the burial grounds. Till now number of 'nalas' in the twin cities had gone under the encroachments of real estate business. Because of these illegal occupations number of tanks those once present in the city now disappeared. Now this 'ghost' of real estate business began spreading its tentacles into burial grounds! Really speaking, this business now has crossed all its ethical limits, in the clouds of greediness. Real business people became like omnivorous and not hesitating to grab any land they feel that is suitable for their business. Their impact now transformed all ponds, 'sikam' lands of ponds along with assigned lands into concrete jungles. This has become story of past because all such lands already gone under their encroachments. Now their eye turned towards burial grounds! Once upon a time burial grounds were present in the outskirts of town or city and people used to felt fear to pass through these lands. Later the realtors used to grab one or two such lands taking care that, it is not known to the people. After making the land clear in such a way that can't be identified that was burial ground, finally used to sold out flats after constructing apartments in such sits. The innocent people, who don't know this back ground, fell in the trap of realtors and move forward to purchase such flats with their hard earned money. After completion of all transactions, if they came to know the fact, nothing will be done against such real business people. Once upon a time such occupations of burial grounds occurred on rare occasions but now became usual practice.

## What happened?

In Sheikpet there lies 30acres of government land and a burial ground is present just beside this land. Sheikpet total population is 2lakh and for this entire population this is only the burial ground to carry out final rights to those of near and dear on the occasion of their death. Since decades this land has been used by the people as burial ground and now hundreds of graves are present. Unfortunately this land lies in the focus of land grabbers. Already most of this land has gone under occupation of illegal occupants who got the support of government officials. Bribes are the main reason for this land grabbing. Taking money as bribe concerned officials gave authentic letters to land encroachers. The people who used to visit this burial ground to pay tributes to their ancestors now fell in great puzzle after knowing some of this land has gone under encroachments. Those who occupied the land dug out the graves and completed their constructions. This is causing for the disappearance of number of graves and the people who visit, sometimes unable to find out the graves of their relatives who died in previous years. Still these land encroachments are being continued. Looking at these illegal activities local people informed 'Netidhatri' about these land grabbing activities. Now some area of such land occupied by some people, arranged metal sheets around it. They won't stop here. Now they are making preparations to dig out the graves. Really speaking burial ground is also considered as place of purity. Even people feel fear to move around that particular area. Real business has no discrimination on the type of land! Temple lands, ponds, 'sikham' lands of pods, 'nalas' and now burial grounds any such land can easily encroached by them and begins their business activities. Here is one fact for everybody's knowledge. The state government sanctioned some amount for the development of 'Mahaprasthanam' of Jubilee hills. At that time the government also allocated funds for the development of 5acrs 20kuntas burial ground land belong to Sheikpet. The realtors are not allowing the officials to take up development activities here because some area of land is under their occupation. If officials come and start their works, their illegal occupations will become exposed. With this fear those land grabbers trying their best to prevent development activities here. Especially under survey number 327 some land gone under encroachments. One such realtor who occupied that land now has been trying to prevent the development works with the support of Municipal officials. Now he completed his fencing around that occupied land and preparing to dig out the graves present in that area.

## Official had done nothing

In general officials will respond when information received. Some officials even though they have orders from higher officials they used to help and work in favour of private persons. For such activities Sheikpet burial ground is best example. When Revanth Reddy was in opposition he knows well about the happenings in burial grounds of Sheikpet. Then he visited the site and assured to protect the land from occupations. He also resisted the attitude of political leaders who were being committed mistakes on this land. He also announced that this land belong to Government. As per his decision immediately after coming to power Revanth Reddy issued orders not to give any permission for constructions in this land. Not caring the orders of CMO, the officials at below level gave permissions to land grabbers. Immediately after receiving permissions such people has began their constructions. Then 'Netidhatri' began to write stories on the happenings in the site. Responding to these stories, officials visited the site and removed some metal sheets used as fencing and released their photos to media. When 'Netidhatri' went to the site, it noticed the half doing of officials. If officials want to stop the illegal constructions, they have to remove all fencing; instead they demolished some metal sheets and simply released those photo graphs. Already officials received the amount whatever they want from the land encroacher. Then we can't expect action more than this from the officials against such land encroacher.

## Not only burial ground but also temple land

One side of the government land, present burial ground and a bund on the other side. On this bund present a goddess temple. The land before goddess temple is being utilized for spiritual purpose since three hundred years. Realtors' eye also focused on this land. With the support of officials real business people occupied land. The realtor who involved in this grabbing activity felt fear against facing angry from the people, announced to leave 1700 yards for park purpose. Whose land is being given by whom? This land belongs to temple. Since three hundred yeas goddess is being worshiped by the local people. It astonishes that, temple land grabbed and again some part of it being given for public park purpose. Now 'Bonalu' festival time is coming near. Lakhs of people used to worship the goddess. Now the realtors gradually encroaching total land of temple and trying to prevent the people to worship freely their goddess. They have made constructions on such encroached lands so that land area get reduced and people can't visit the temple freely as in previous years because of congested land. The primary duty of officials to prevent such encroachments but unfortunately they are in the service of encroachers. Now officials are not showing any fear because already they have earned enormous wealth which is sufficient enough for three generations. Even if caught, they have confidence enough to come out and rejoin their duties. These bribes are making them to enjoy grandeur life. They have well support from political leaders. So, Present government shall resort to take stern action against such corrupt officials as well as land encroachers to prevent such illegal activities.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
26-06-2024 బుధవారం

# విద్యార్థినిలకు పాఠ్యపుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలంలో కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో పాఠ్యపుస్తకాలు మరియు యూనిఫామ్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థినులకు పుస్తకాలు పంపిణీ చేసిన భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్రావు ఈ కార్యక్రమంలో ఎండి నవాబ్, మండల నాయకులు, కార్యకర్తలు మరియు పాల్గొన్నారు.

# వసూల్ రాజాలను గుర్తించి పోలీసుల కేసు నమోదు చేయాలి

**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి నియోజకవర్గంలో వనపర్తి పట్టణంలో ఇసుక మట్టి రేషన్ కాంట్రాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్స్ ప్రైవేటు స్కూల్స్ కళాశాలలు ప్రైవేట్ ప్రభుత్వ హాస్టల్స్ ప్రభుత్వ అధికారుల నుండి 300 నుండి దాదాపు పదివేల వరకు వసూలు చేస్తున్న వసూల్ రాజాలను గుర్తించి పోలీసులు కేసు నమోదు చేసి జైలుకు పంపాలని మేధావులు నిజాయితీపరులు కోరుతున్నారు కొందరు ఫలానా అధికారి నాకు తెలుసు నీకు ఏమైనా పని ఉంటే నాకు చెప్పు త్వరగా చేయిస్తానని ఒప్పందం చేసుకొని డబ్బులు తీసుకుంటున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . అలాంటి వారిని గుర్తించి వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పలువురు కోరుతున్నారు . రైస్ మిల్లర్స్ వ్యాపారస్తులు మార్కెట్ యార్డ్ లలో ఇన్ఫార్మర్లుగా వ్యవహరించే వారిని గుర్తించాలని అలాంటి వారిని గుర్తించి పోలీసులకు తెలపాలని పలువురు కోరుతున్నారుబ్. రైస్ మిల్లర్స్ కిరాణం వ్యాపార వర్గాలను బెదిరించి ఫలానా అధికారి నాకు తెలుసు మీకు ఏ అధికారి వచ్చిన నాకు తెలపాలని మీపై ఎలాంటి ఒత్తిళ్లు లేకుండా ఇబ్బందులు లేకుండా చూస్తానని హెూదాను అడ్డుపెట్టుకొని వారితో డబ్బులు వసూలు చేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి . సీసీ కెమెరాల ద్వారా సాక్ష్యం పెట్టి డబ్బులు ఇచ్చేవారు ధైర్యంగా అలాంటి వారిపై పోలీస్ అధికారులకు సమాచారం ఇవ్వాలని నిజాయితీపరులు కోరుతున్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ బంద్ పిలుపు



**జైపూర్, నేటిధాత్రి:**
మంగళవారం రోజున రాష్ట్ర వ్యాప్తంగా అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పాఠశాలల బంద్ ను ప్రకటించింది. పాఠశాలల్లో పెంచుతున్న అధిక ఫీజులు తగ్గించాలని, అదేవిధంగా పర్మిషన్ లేని పాఠశాలలను మూసివేయాలని, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతూ మరియు పిల్లల తల్లిదండ్రుల నుండి ఫీజుల పేరుతో దోపిడి చేస్తున్న ప్రైవేట్ యాజమాన్యం యొక్క పాఠశాలల గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ బంద్ ను ప్రకటించడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ నాయకురాలు మామిడి అక్షిత మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలు మొదలై 15 రోజులు గడుస్తున్న ఇంత వరకు పుస్తకాలు, యూనిఫాం పంపిణీ జరగలేదని ఆరోపించింది. మన తెలంగాణలో మెగా డీఎస్సీ నిర్వహించి 24 వేల ఖాళీ టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. మధ్యాహ్న భోజన పథకంలో జరుగుతున్న అవకతవకలపై ప్రభుత్వం దృష్టి సారించాలని, అలాగే ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత లేకుండా ఎంఈఓ, డీఈవో లు చూసుకోవాలని, అదేవిధంగా విద్యారంగ అభివృద్ధి కోసం "ఫీజు నియంత్రణ చట్టం"అమలు చేసి విద్యార్థులకు అన్ని రకాలుగా ప్రభుత్వ, ప్రైవేటు యాజమాన్యం సహకరించాలని ఏబీవీపీ తరఫున తెలియజేస్తున్నాం అన్నారు. పిల్లల ఉజ్వల భవిష్యత్తు కోసం చేస్తున్న ఈ బంద్ కు అందరూ సహకరించి విజయవంతంగా మా నిరసనకు మద్దతు ఇవ్వాలని కోరారు.

# వైభవంగా రేణుక మాతా అభిషేకం



**కొల్చారం (మెదక్), నేటిధాత్రి:**
అదిశక్తి పరాశక్తి అమ్మా రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో అందరు చల్లగా ఉండాలని పాల్వంచ బాలమణి నారాగౌడ్ దంపతులు కోరుకున్నారు. అమ్మను నమ్ముకుని చేసిన పనులుసత్ఫలితాలనిస్తాయని పేర్కొన్నారు. మండల కేంద్రం కొల్చారంలో శ్రీ రేణుక ఎల్లమ్మ తృతీయ వార్షికోత్సవము అనంతరం 24 వ మంగళవారం నాడు శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో పాల్వంచ బాలమణి నారాగౌడ్ దంపతులచే శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయంలో అభిషేక,అలంకరణ, అర్చన కార్యక్రమం నిర్వహించగా చల్లూరి కృష్ణ శర్మ, సాగరికల మంత్రోచ్ఛహరణల మధ్య ఘనంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరై తీర్థ ప్రసాదాలు స్వీకరించారు . ఈ కార్యక్రమంలో రామకృష్ణ గౌడ్, అశోక్ గౌడ్ పాపగౌడ్,లక్ష్మి నారాయణ గౌడ్, సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

# వానాకాలం పంటల సాగుపై అవగాహన



**రామాయంపేట (మెదక్), నేటిధాత్రి :**
రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ విధానం ద్వారా నేరుగా రైతులకు వ్యవసాయ విశ్వ విద్యాలయం శాస్త్రవేత్తలచే అవగాహన కల్పించడంలో భాగంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ రైతు నేస్తం కార్యక్రమం పేరుపైన ప్రతి మంగళవారం రైతు వేదికల్లో అవగాహన కార్యక్రమం నిర్వహిస్తుంది అందులో భాగంగా ఈరోజు వానాకాలంలో వివిధ పంటల సాగు విధానం చీడపీడల నివారణ ఎరువుల యాజమాన్యం వంటి అంశాలపై ప్రొఫెసర్ జయ శంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం రాజేంద్రనగర్ వారిచే వివిధ యూట్యూబ్ వీడియోలను ప్రదర్శించడం తోపాటుగా రైతులతో నేరుగా చర్చించి వారి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది ముఖ్యంగా ఈ వానాకాలం సాగుకు సంబంధించి తొలి దశలో ఖర్చులకు సంబంధించి విత్తన మరియు ఎరువులు పురుగుమందుల యజమాన్యం నిమిత్తం రైతుకు ఆర్థికంగా సహాయం అందించే విధంగా రైతు భరోసా కార్యక్రమం ద్వారా ఆర్థిక చేయూత అందించే ఉద్దేశంతో రాష్ట్రస్థాయిలో విధివిధానాలను రూపొందిస్తున్నారు అందులో భాగంగా ప్రధమంగా నేరుగా క్షేత్రస్థాయిలోని రైతుల అభిప్రాయాలను సేకరించి ఏ విధంగా రైతు భరోసా కార్యక్రమం కింద ఆర్థిక చేయూతనిస్తే ఎక్కువ మంది రైతులకు లాభాలు చేకూరుతాయో ఎన్ని ఎకరాల వరకు రైతు భరోసా ఇస్తే ఎక్కువ రైతులకు లబ్ధి చేకూతుందో వంటి అంశాలను క్షేత్రస్థాయిలోని రైతులతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు గారు మాట్లాడడం జరిగింది అదేవిధంగా ప్రతి రైతు వేదిక లో ఈ సమావేశానికి హాజరైనటువంటి రైతుల యొక్క అభిప్రాయాలను రాతపూర్వకంగా సేకరించి రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు అందజేయాలని క్షేత్రస్థాయిలో పని చేస్తున్నటువంటి జిల్లా వ్యవసాయ అధికారి సహాయ వ్యవసాయ సంచాలకులు మండల వ్యవసాయ అధికారులు వ్యవసాయ విస్తీర్ణ అధికారులకు ఆదేశించడం జరిగింది. ఈరోజు రామాయంపేట రైతు వేదిక నందు నిర్వహించినటువంటి రైతు నేస్తం అవగాహన కార్యక్రమానికి సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి వసంత సుగుణ మండల వ్యవసాయ అధికారులు రాజ్ నారాయణ హరిప్రసాద్ టెక్నికల్ వ్యవసాయ అధికారి సతీష్ మరియు రామాయంపేట వ్యవసాయ డివిజన్ చెందిన రైతులు మరియు వ్యవసాయ విస్తీర్ణాధికారులు పాల్గొనడం జరిగింది అనంతరం రైతులకు ఈ వాడాకాలంలో ప్రభుత్వం ద్వారా అందించే వివిధ పథకాల గూర్చి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది.

## ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో రోగులపై
# ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డాక్టర్లు




**వనపర్తి, నేటిధాత్రి :**
వనపర్తి జిల్లా కేంద్రంలో ఏరియా ఆసుపత్రిలో ప్రభుత్వ డాక్టర్లు రోగులపై తెలుసుగా ప్రవర్తిస్తున్నారని రమేష్ తెలిపారు మంగళవారం నాడు ఉదయం బిపి గురించి టెస్ట్ చేసుకోవడానికి వెళ్తే నీకు బీపీ నార్మల్ గా ఉన్నది నేనేం చేయాలి మరి అని దురుసుగా ప్రవర్తించి నిర్లక్ష్యంగా మాట్లాడారు నీవు ఇక్కడికి ఎందుకు వచ్చావు నీవు ఏం పని చేస్తున్నావు తమాషా చేస్తున్నావ అని బెదిరింపుల చర్యలకు పాల్పడ్డాడని తెలిపారు . నీకు ధైర్యం ఉంటే మాపై జిల్లా కలెక్టర్ చీఫ్ సెక్రటరీ డిఎంహెచ్ఓకి ఫిర్యాదులు చేసుకో మేము భయపడం అని టెస్ట్ చేయించుకున్న వ్యక్తి డాక్టర్లపై హ్యూమన్ రైట్స్ ఢిల్లీ లోకాయుక్త డిఎంహెచ్వో కలెక్టర్ చీఫ్ సెక్రటరీ ముఖ్యమంత్రికి ఫిర్యాదులు చేస్తానని చెప్పారని రమేష్ తెలిపారు ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ల దురుసు పరావర్తన రోగులపై ఆవేశం ఆగ్రహం వ్యక్తం చేస్తున్న డాక్టర్లపై విచారణ చేసి చర్యలు తీసుకోవాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు ఎం ఏ ఖాదర్ పాషా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# ఘోర రోడ్డు ప్రమాదం



**డెస్క్, నేటిధాత్రి :**
సంగారెడ్డి జిల్లాలో మంగళవారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పటాన్చెరు ఓఆర్ఆర్ రింగ్ రోడ్డు ముత్తంగి జంక్షన్ వద్ద ఆగి ఉన్న సిమెంట్ ట్యాంకర్ను డీసీఎం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో డీసీఎతంలోని ఇద్దరు కూలీ లు మృతిచెందారు. డ్రైవర్కు తీవ్ర గాయాలయ్యాయి. ఘటనా స్థలా నికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

# 11 కేవీ విద్యుత్ వైర్ తగిలి దుక్కిటేద్దు మృతి



**చిట్యాల, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండల కేంద్రంలో వెంకట్రావుపల్లి సి గ్రామ శివారులో నద్దునూరి రాజుకుమార్ తండ్రి రాజ పోశయ్య దుక్కి దున్నే ఎద్దు మంగళవారం రోజున 11 కె వి ట్రాన్స్ఫార్మర్ ఎర్త్ వైర్లు తగిలి ప్రమాదవశాత్తు అక్కడిక్కడే మరణించడం జరిగింది.ఎద్దు విలువ 80000 రూపాయలు ఉంటుందని రైతు ఆవేదన చెందుతున్నారు, ప్రభుత్వం సహాయం చేసి ఆదుకోవాలని అన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకుల సవాల్ స్వీకరించిన
# ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి



**వీణవంక,( కరీంనగర్ జిల్లా), నేటిధాత్రి:**
వీణవంక మండల కేంద్రంలోని కౌశిక్ రెడ్డి నివాసం నుండి మంగళవారం ఉదయం 11 గంటలకు చెల్పూర్ హనుమాన్ టెంపుల్ వద్దకు వస్తుండగా హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ని దాదాపు 200 మంది పోలీసులు వీణవంక ఇంటి దగ్గర హౌస్ అరెస్ట్ చేసారు. గృహ నిర్బంధంలో ఉంచారు. మంత్రి పొన్నం ప్రభాకర్ కాంగ్రెస్ నాయకులు అవినీతిని నిరూపించమని సవాలు విసురుతారు.. మళ్ళీ వారే పోలీసులను పంపి అరెస్ట్ చేయింశారు. ఇదేనా కాంగ్రెస్ నేతల తీరు? ప్రభుత్వం మీదే కదా? పోలీసు యంత్రాంగం మీ కను సన్నల్లోనే నడుస్తోంది కదా? ఇప్పటి కైనా నా సవాల్ కు సిద్ధం కండి! నేను ఒక్కడినే వస్తాను.. కార్యకర్తలు కూడా నా వెంట రారు. నన్ను విడిచి పెట్టండి.. నేను చెల్పూర్ హనుమాన్ దేవాలయం వద్దకు రావడానికి సిద్ధంగా ఉన్నాను. మీ పోలీసులకు చెప్పండి.. దమ్ముంటే నన్ను అనుమతించండి. నేను గతంలో హుజురాబాద్ నియోజకవర్గంలో కెసిఆర్ చేసిన అభివృద్ధి పై చర్చకు సిద్ధమని అప్పటి ఎమ్మెల్యే ఈటల రాజేందర్ కి విసిరితే రాలేదు.. మేము హుజురాబాద్ అంబేద్కర్ కూడలిలో కూర్చొని చాలా సేపు వేచి చూశాము. సవాల్ అంటే అది. నా సవాల్ ఎప్పుడైనా ఆ విధంగానే ఉంటుంది. ఐనా ఈరోజు దేవుడి సాక్షిగా మీరు చేసిన సవాలు కు నా నిజాయితీ నిరూపించుకునేందుకు నేను తడి బట్టలతో ప్రమాణం చేస్తున్న.. నేను ఎక్కడ కూడా ఒక అవినీతి చేయలేదు.. చేసే అవుసరం నాకు లేదు.. చెయ్యను కూడా.. మంత్రి పొన్నం ప్రభాకర్ ను నేను సవాల్ చేస్తున్న.. రేపు 12 గంటలకు నువ్వు అపోలో వెంకటేశ్వర స్వామి టెంపుల్ కి వచ్చి నా సవాల్ ని స్వీకరించి నీ నిజాయితీ నిరూపించుకో.. ఒకవేళ నువ్వు రాకపోతే నువ్వు అన్ని స్కామ్ లు చేసినట్లే.. అక్రమంగా నువ్వు వేల కోట్ల రూపాయలు దోచుకున్నావని ఒప్పుకున్నట్టే.. చాలు అన్నారు.

# 5000 మందితో సహజ యోగ మహెూత్సవం



**శేరిలింగంపల్లి, నేటిధాత్రి :**
పరమపూజ్య శ్రీ మాతాజీ నిర్మలా దేవి గారు స్థాపించిన సహజయోగ నేడు సుమారు 170 దేశాలలో వ్యాపించి, సహజయోగ ధ్యాన కేంద్రాలను స్థాపించబడ్డాయి. ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మంది కుల, మత, ప్రాంత, భాష, వయస్సుతో నిమిత్తం లేకుండా సహజయోగ సాధన చేస్తూ దైనందిన జీవితంలో తాము ఎదుర్కొంటున్న శారీరిక, మానసిక, భావోద్వేగ సమస్యలను పరిష్కరించుకుంటు, ఆధ్యాత్మికమైన సంతృప్తి ని పొందుతున్నారు.

ఈ సందర్భముగా, సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ, తెలంగాణలో ఉన్న ప్రతి మనషికి సహజ యోగ ద్వారా వచ్చే ప్రశాంతత ను మరియు ఆనందాన్ని అందించటానికి, హైదరాబాద్ రియలైజేషన్ టూర్ ని పెద్ద ఎత్తున నిర్వహించటానికి ప్రణాళిక సంసిద్ధం చేశారు. ఈ ప్రోగ్రాం లు జూన్ 26 నుండి, జూన్ 30 వరకు నిర్వహించ బడపోతున్నాయి. సుమారు 500 మంది ప్రతినిధులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల మరియు విదేశాల నుండి, వచ్చి పాల్గొనబోతున్నారు. వీరందరూ ఈ నాలుగు రోజులు ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరుకు సహజయోగా పరిచయ కార్యక్రమాలు మరియు స్ట్రెస్ మానేజ్ మెంట్ సెషన్స్ ని వివిధ కళాశాలల్లో మరియు పాఠశాలాలో నిర్వహించబోతున్నారు.

ఆ తరువాత సాయంత్రం మెగా సహజయోగ పరిచయ మరియు సంగీత కార్యక్రమాలు నిర్వహించబడతాయి. వివరాలు.... సరూర్ నగర్ ఇన్డోర్ స్టేడీయం లో జూన్ 28 సాయంత్రం 5 గంటలకు., నిజాంకాలేజ్ గ్రౌండ్స్ జూన్ 29 సాయంత్రము 5 గంటలకు మరియు వ 30 తేదీ పీజేఆర్ స్టేడియం చందానగర్ లో సాయంత్రము 5 గంటలకు నిర్వహించబోతున్నాము.

ఈరోజు మీడియా సమావేశంలో సహజ యోగ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు గౌరు కృష్ణ మరియు సభ్యులు విడుదల చేసారు. సహజయోగ అధ్యక్షులు మరియు సభ్యులు హైదరాబాద్ మరియు తెలంగాణ లో వున్నా ప్రతీ ఒక్కరిని సహజయోగ పరిచయకార్యక్రమాలకు వచ్చి, సహజయోగ ద్వారా వచ్చే అన్ని రకాల ప్రయోజనాలను ఆస్వాదించ వలసిందిగా ఆహ్వనం తెలియచేసారు. సహజ యోగ అభ్యాసం ఇప్పుడైనా, ఎక్కడైనా ఉచితం. ఎలాంటి రుసుము చెల్లించావలిసిన అవసరం లేదని వారు ఈ సందర్భంగా తెలియ చేశారు.

# జూన్ 26 పాఠశాలల బందును విజయవంతం చేయాలి

- ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శశికాంత్
- ప్రైవేట్ విద్యా సంస్థల దోపిడిని కట్టడి చేయడంలో ప్రభుత్వం, అధికారులు విఫలం : ఏబీవీపీ



**రామయంపేట (మెదక్), నేటిధాత్రి:**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మారింది గాని పరిపాలన విధానం మారలేదు అలాగే అధికారం మారింది గానీ అధికారుల తీరు మారలేదు ఎందుకంటే రాష్ట్ర భవిష్యత్తు కావచ్చు దేశ భవిష్యత్తు గాని నిర్మాణం చేసేటటువంటి విద్యా రంగం మీద ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వానికి ఎలాంటి పట్టింపు లేకుండా పోయింది విద్యాసంస్థలు మొదలై సుమారుగా 15 రోజులు కావస్తున్న ప్రైవేట్ పాఠశాలలు కళాశాలలు అత్యధిక ఫీజులు వసూలు చేస్తూ అనుమతులు లేకున్నా విద్యాసంస్థలను చలామణి చేస్తున్నారు అలాగే ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా విచ్చలవిడిగా పుస్తకాలు అమ్ముతున్నప్పటికీ ఈ యొక్క అధికారులు మొద్దు నిద్ర విడాడం లేదు ఈరోజు బ్రాండ్ల పేరుతోటి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు అమ్ముతూ ఆ సిలబస్ కాకుండా వేరే పుస్తకాలను కొంటె మీకు విద్యను ఎవరు చెప్తారు అవి మా పాఠశాలలో చెల్లవు అంటూ బెదిరిస్తున్నారు యాజమాన్యాలు అలాగే ఈరోజు విద్యాసంస్థలన్ని విద్యా కేంద్రాలుగా ఉండాల్సిన విషయం మరిచి వ్యాపార కేంద్రంగా మారిపోయాయి అలాగే నూతనంగా ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలకు పైగా కావస్తున్న ఈ యొక్క రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యారంగం గురించి మాట్లాడిన పాపాన పోలేదు అలాగే ఈ యొక్క రాష్ట్రంలో మద్యానికి మంత్రి ఉన్నాడు కానీ విద్యకు మంత్రి కరువైపోయారు కాబట్టి ఈ యొక్క రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసే విధంగా సరైన పద్ధతిలో నడిపే విధంగా స్పెషల్ కమిటీని వేసి విద్యారంగ పరిస్థితులను చక్కదిద్దాలని అలాగే ప్రైవేట్ విద్యాసంస్థల దోపిడీలని అరికట్టాలని డిమాండ్ చేస్తుంది ప్రభుత్వం విద్యారంగం మీద చూపిస్తున్న నిర్లక్ష్యతను నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా ఏబీవీపీ బంద్ పిలుపునివ్వడం జరిగింది ప్రతి ఒక్క విద్యా సంస్థ ఈ యొక్క బందులో పాల్గొని విద్యారంగ శ్రేయస్సు కొరకు విద్యార్థులు అభివృద్ధి కొరకు కృషి చేయాలని కోరుతున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ నగర కార్యదర్శి శివ ఏబీవీపీ నాయకులు సంపత్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్లతో మంచినీటి పథకం

- సెంట్రల్, స్టేట్, మున్సిపల్ నిధులతో ఏర్పాటు
- 27న శంకుస్థాపనకు కొత్తగూడెం రానున్న భట్టి, కోమటిరెడ్డి, తుమ్మల, పొంగులేటి.
- మున్సిపల్ కార్పోరేషన్ కు కృషి
- సింగరేణి పరిరక్షణకు ఎంతటిత్యాగానికైె సిద్ధమే
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, నేటిధాత్రి :**
కొత్తగూడెం దాహార్తిని తీర్చేందుకు రూ.124.48 కోట్ల సంయుక్త నిధులతో మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఎంఎల్ఏ కూనంనేని సాంబశిరావు తెలిపారు. సోమవారం స్థానిక తాటిపెల్లి రెసిడెన్సీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంచినీటి పథకం శంకుస్థాపనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కతో పాటు జిల్లా ఇంచార్జ్ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి హాజరవుతున్నారని చెప్పారు. కొత్తగూడెంలో మంచినీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఇందుకు శాశ్వత పరిష్కారం దిశగా ఆలోచన చేసామన్నారు. కిన్నెరసాని నుండి కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధితో పాటు ఇతర ప్రాంతాలకు 150 కి.మీ మేరా నూతన పైపులైన్లు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. ఇందు కోసం ఖర్చుయ్యే మొత్తంలో 60 శాతం కేంద్ర ప్రభుత్వం నిధులు, 30 శాతం రాష్ట్ర ప్రభుత్వ నిధులతో పాటు 10 శాతం మున్సిపల్ నిధులు వెచ్చిస్తారని అన్నారు. ఈ నీటి పథకంలో భాగంగా ఇల్లెందు క్రాస్రోడ్ వద్ద 2.65 లక్షల లీటర్ల నీటిని ప్రతి రోజు శుద్ధి చేసే కేంద్రం ఉంటుంది. శుద్ధి చేసిన నీటిని హైలెవల్ ట్యాంకులకు సరఫరా చేసి అక్కడి నుండి ఇంటింటికీ సరఫరా చేస్తారని చెప్పారు. ఇందు కోసం పాతకొత్తగూడెంలో 20 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకు, విశ్వనాథ్ కాలనీలో 10 లక్షల లీటర్లు, రామవరంలో 8 లక్షల లీటర్ల సామర్థ్యం గల ట్యాంకులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. పైపులైన్ల నిర్మాణం సమయంలో పాతపైపులైన్ల లీకులను పూడ్చటంతో పాటు ప్రతీ ఒక్కరికీ నీరు సరఫరా అయ్యేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ పనుల్లో ఎక్కడా నాణ్యత లోపించకుండా అనునిత్యం పర్యవేక్షణ చేస్తూ ప్రజా కట్టడాలు కలకాలం నిలిచేలా చర్యలు తీసుకుంటామన్నారు.. అదే విధంగా రూ.4కోట్లతో పోస్టాఫీస్ సెంటర్, జివి మాల్ ఏరియాలతో పాటు సెయింట్ మేరీస్ స్కూల్ ఎదురుగా వర్షపు నీరు నిల్వ ఉండకుండా డ్రైనేజీలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వర్షపునీరు రోడ్లపై నిలవకుండా నేరుగా బైపాస్ రోడ్ కలిసేకిందికి పోయేలా, మరో వైపు గోదుమ వాగులో కలిసే డ్రైనేజీల డిజన్ చేస్తున్నట్లు చెప్పారు. అదే విధంగా ముర్రేడువాగుపై రెండో వంతెన పనులు పూర్తి కాగానే ఆ బ్రిడ్డీతో పాటు వేపలగడ్డ వద్ద ఏర్పాటు చేసిన రైల్వే వంతెనను మరో సారి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ముర్రేడు వాగు ఇరువైపులా కోతకు గురికాకుండా రూ.30 కోట్లతో రివిట్మెంట్ కోసం ప్రతిపాదనలు చేసి ప్రభుత్వానికి సమర్పించినట్లు తెలిపారు. సింగరేణి, కేటిపిఎస్ సిఎస్ఆర్ స్కీం నిధులు సక్రమంగా విడుదలయ్యేలా చూసి పాల్వంచతో పాటు కొత్తగూడెంలోన్ని అన్ని ప్రాంతాలకు రోడ్లు, డ్రైనేజీలు ఏర్పాటు చేస్తామన్నారు. కొత్తగూడెం, పాల్వంచ మున్సిపాలిటీలను కలుపుతూ మున్సిపల్ కార్పోరేషన్గా చేసేందుకు ప్రభుత్వానికి నివేదిక సమర్పించామని, దీనిపై అధ్యయనం జరుగుతోందన్నారు ఎయిర్పోర్టు విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని, సీతారామ ప్రాజెక్టు జలాలు కొత్తగూడెం నియోజక వర్గ పరిధిలోని ప్రతీ ఎకరాకు అందేలా ప్రభుత్వాన్ని కోరామని, అందుకు సానుకూల స్పందన లభించిందన్నారు. కేటిపిఎస్ లో 800 మెగావాట్ల విద్యుత్ స్టేషన్ ఏర్పాటుకు చేసేందుకు కృషి చేస్తున్నామని, త్వరలో బైపాస్ రోడ్లు, స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో ప్రభుత్వంతో కూలంకుషంగా మరోసారి చర్చించి నిధులు రాబట్టేందుకు కృషి చేస్తామని. కొత్తగూడెం నియోజకవర్గం రాష్ట్రంలోనే ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దేంకు అన్ని విధాలా ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి అభివృద్ధి చేసి తీరుతామని చెప్పారు.

సింగరేణి పరిరక్షణకు త్యాగాలకైనా సిద్ధం. సింగరేణిని ప్రైవేటీకరణ చేసి బొగ్గు గనులు వేలం వేసేందుకు నరేంద్రమోడి ఆధ్వర్యంలో కేంద్ర యోచిస్తోందని, దీనికి ఇక్కడి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సిద్దపడుతున్నారని, తెలంగాణ కొంగుబంగారమైన సింగరేణిని కాపాడుకునేందుకు ఎంతటి త్యాగాలకైనా సిద్ధమే అని కూనంనేని అన్నారు. 80 శాతం ఇప్పటికే ప్రైవేటీకరణవైపు నడుస్తోందని, కోయగూడెంలో అరవిందో కంపెనీ పనులు చేస్తోందని, రామకృష్ణాపురం, సత్తుపల్లి మైన్లను ప్రైవేటు వ్యక్తులకు అప్పగించే కుట్రలు సాగుతున్నాయన్నారు. గుజరాత్, ఒడిస్సాలో బొగ గనులను ప్రభుత్వమే నిర్వహిస్తుంటే ఇక్కడ ప్రైవేటుకు అప్పగించే ప్రయత్నాలు 2/2 చేటరన్నారు. సింగరేణి పరిరక్షణకు త్వరలో కార్యచర్యణ ప్రకటిస్తామని, ఆమరణదీక్ష చేసి రక్షించుకుంటామని స్పష్టం చేశారు.

ఈ విలేకరుల సమావేశంలో ఈ సిపిఐ జిల్లా కార్యదర్శి. సాబీర్ పాషా, జిల్లా కార్యవర్గ సభ్యులు చంద్రగిరి శ్రీనివాసరావు, దుర్గరాశి వెంకన్న, చలగంటి శ్రీనివాస్, మున్సిపల్ చైర్పర్సన్ కాపు సీతాలక్ష్మి, కౌన్సిలర్లు కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, పి సత్యనారాయణ చారి, మునిగడప పద్మ, కాసుల ఉమారాణి, విజయలక్ష్మి, బండి నర్సింహా, అనీల్, సత్యభామ, విమల, ఆమని, వేణు, ప్రసాద్, దుర్గ, కో ఆప్షన్ సభ్యులు అనురాధ, బుచ్చయ్య, నాయకులు మునిగడప వెంకటేశ్వర్లు, శ్రీధర్, దుర్గాప్రసాద్, మసూద్, రావి రాంబాబు, శ్రీరాములు, పూర్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ
26-06-2024 బుధవారం

## కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ

డెస్క్, నేటిధాత్రి : వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో అయినవోలు మండలం లోని కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ చెక్కులు పంపిణీ కార్యక్రమానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే శ్రీ కె ఆర్ నాగరాజు హాజరై పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి లీగల్ సెల్ వైస్ ప్రెసిడెంట్ నిమ్మాని శేఖర్ రావు టిపిసిసి ఎస్టీ సెల్ కోఆర్డినేటర్ రాయపురం సాంబయ్య మండల పార్టీ అధ్యక్షులు సమ్మెట మహేష్ గౌడ్ ఎమ్మార్వో విక్రమ్ కుమార్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అబిడి రాజిరెడ్డి సీనియర్ నాయకులు



వెంకటేశ్వరరావు పోలేపల్లి బుచ్చిరెడ్డి

## లక్ష్మి పార్థివదేహానికి నివాళులు అర్పించిన టీపీసీసీ ఉపాధ్యక్షులు

పరకాల, నేటిధాత్రి : పరకాల గౌడ సంఘం నాయకుడు గుర్రం సదానందం తల్లి గుర్రం లక్ష్మి నిన్నటిరోజున అకాలమరణం చెందడం జరిగింది. టీపీసీసీ ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య,గుర్రం లక్ష్మి పార్థివదేహాన్ని సందర్శించి, పూల మాలలువేసి,నివాళులు అర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్,సీనియర్ నాయకుడు పర్నెం తిరుపతి రెడ్డి,బొల్లె బిక్షపతి,మున్సిపల్ కౌన్సిలర్లు మడికొండ సంపత్ కుమార్, ఒంటెరు సారయ్య, నల్లెల్ల జ్యోతి అనిల్, పసుల లావణ్య రమేష్,కాంగ్రెస్ పార్టీ మరియు గౌడ సంఘం నాయకులు దొమ్మటి సదానందం గౌడ్,బండి కుమార్



గౌడ్,మార్క నారాయణ గౌడ్,బండి సమ్మయ్య గౌడ్,డాక్టర్ మడికొండ శ్రీను,మెరుగు శ్రీశైలం గౌడ్,ఆముదాలపల్లి మల్లేష్ గౌడ్,పుల్యాల గాంధీ, మరుపట్ల మహేష్,పోషణపల్లి నాగరాజు,దూలం వేణు గౌడ్, మార్క తిరుపతి గౌడ్,దండ్రే శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో జూనియర్ డాక్టర్ల ధర్నా

- డిమాండ్లు నెరవేర్చాలని సమ్మెకు దిగిన జూనియర్ డాక్టర్లు
- రెండో రోజు, కేఎంసి నుండి ఎంజీఎం ఆసుపత్రి వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించి, ఎంజీఎం ఆవరణలో సమ్మెకు దిగిన జూనియర్ డాక్టర్లు







నేటిధాత్రి, వరంగల్ (ఎంజీఎం) : వరంగల్ ఎంజీఎం ఆసుపత్రిలో జూనియర్ డాక్టర్లు రెండో రోజున సమ్మెకు దిగారు. తమ న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో ధర్నాకు దిగారు. గత ఐదు రోజుల క్రితమే ఎంజీఎం అధికారులకు సమ్మె నోటీసులు అందజేసిన జూనియర్ డాక్టర్ల బృందం, అధికారుల నుండి ఎలాంటి స్పందన రాకపోవడంతో తమ నిర్ణయాల సాధన కోసం తప్పని పరిస్థితుల్లో సమ్మె బాట పట్టారు.

### కేఎంసి నుండి ఎంజీఎం ఆసుపత్రి వరకు జూనియర్ డాక్టర్ల ర్యాలీ..

జూనియర్ డాక్టర్లు సమ్మెలో భాగంగా రెండవ రోజు మంగళవారం జూనియర్ డాక్టర్లు పెద్ద ఎత్తున కాకతీయ మెడికల్ కాలేజ్ నుండి ఎంజీఎం ఆసుపత్రి వరకు ర్యాలీ నిర్వహించి, వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి ఆవరణలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వద్ద టెంట్లు వేసుకొని ధర్నా నిర్వహించారు. ధర్నాలో పాల్గొన్న జూనియర్ డాక్టర్లు ప్లకార్డులు పట్టుకొని తమ నిరసనలు, పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, డిమాండ్లు నెరవేర్చాలని కోరారు. తమ ప్రధానమైన ఎనిమిది డిమాండ్లను సత్వరం నెరవేర్చాలని కోరారు. ఈ సందర్భంగా జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు మాట్లాడుతూ, ప్రభుత్వాలు మారిన, జూనియర్ డాక్టర్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న తీరుగా ఉందని, వైద్య విశ్వవిద్యాలయాల్లో మౌలిక వసతుల కల్పన అనేది పాలకులు పట్టించుకోవడం లేదని, తాము 8 డిమాండ్లతో సమ్మె బాట పట్టామని, అందులో రెండు మాత్రమే జూనియర్ డాక్టర్లు కావలసినవి ఉన్నవి అని, మిగతావి ప్రజల కోసం అని తెలిపారు.

### కేఎంసిలో రోడ్లు వేయండి..

కాకతీయ వైద్య కళాశాలలో రోడ్లు అత్యంత దారుణంగా ఉన్నాయని, వైద్యులు, వైద్య విద్యార్థులు ప్రమాద బారిన పడి గాయాల పాలవుతున్నారని అన్నారు. కాకతీయ మెడికల్ కళాశాలలో రోడ్లు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నామన్నారు. మౌలిక సదుపాయాల కల్పనతో పాటు తమ ఎనిమిది డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే అత్యవసర సేవలు కూడా నిలిపివేస్తామని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో జూనియర్ డాక్టర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నాలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

పరకాల, నేటిధాత్రి : హన్మకొండ జిల్లా పరకాల మున్సిపాలిటీ పరిధిలోని పలుకాలనీల లో ఉన్న డ్రైనేజీ నిర్మాణం కోసం నాలాలను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య,అదనపు కలెక్టర్ రాధిక గుప్తా,ఇతర అధికారులతో కలిసి మంగళవారం రోజున పరిశీలించారు. పరకాల నుండి హుజురాబాద్ రోడ్‌లోని బండ్ల బాట వద్ద డ్రైనేజీ నిర్మాణానికి సంబంధించిన సర్వే పనులను క్షేత్రస్థాయిలో కలెక్టర్ పరిశీలించి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పరకాల



ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, ఏసీపీ కిషోర్ కుమార్,పురపాలక సంఘం కమిషనర్ నర్సింగం,సర్వే,రెవెన్యూ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# ఇండ్ల మధ్యలో గెస్ట్ హౌస్?







నేటిధాత్రి, వరంగల్ తూర్పు :

- ఇష్టారీతిగా అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందా?
- రాత్రి పూట మాత్రమే గెస్ట్ హౌస్ నడుపుతున్నట్లు స్థానికుల ఆరోపణ
- గెస్ట్ హౌస్ లో రోజు ఫంక్షన్లకు ఇవ్వడం, ఫంక్షన్ల పేరిట పార్టీలు చేసుకోవడం, రోడ్డు మీద వాహనాల పార్కింగ్, డిజే సౌండ్స్, పక్కనే ఉన్న కాలనీ వారికి ఇబ్బందులు కలుగ చేయడం
- కాశీబుగ్గ, ఎల్బినగర్, టెలికాంకాలనీ లో, రెసిడెన్షియల్ పేరుతో ఉన్న ఇంట్లో, గెస్ట్ హౌస్ పేరిట కొత్త దందాకి తెర లేపిన వ్యక్తి ఎవరు?
- కొన్ని ఏండ్లుగా కిరాయికి ఇస్తున్న ఇంటిని, మూడు నెలల క్రితం స్థానిక కార్పొరేటర్ అండదండతో, గెస్ట్ హౌస్ అని మార్చి, రోజుకి 10వేల చొప్పున కిరాయికి డబ్బులే లక్ష్యంగా చేసుకుని దందా షురూ చేశారని స్థానికుల ఆరోపణ?
- రెసిడెన్షియల్ పేరుతో ఉన్న డబల్ బెడ్ రూం ఇంట్లో, అక్రమంగా గెస్ట్ హౌస్ అని బోర్డు పెట్టి, కమర్షియల్ బిజినెస్ నడపడం ఎంత వరకు సమంజసం అని స్థానికుల ప్రశ్న?
- టెలికాం కాలనీ వాసులు అందరూ కలిసి వెళ్ళి పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదు అంటున్న కాలనీ వాసులు?
- మంత్రిని కలిసి తమ గోడు వెళ్లబోసుకున్నారు స్థానికులు. మంత్రి చెప్పినా కానీ పోలీసులు పెడ చెవిన పెట్టినట్లు స్థానికులు వాపోతున్నారు?
- ఇది మా పని కాదు, మున్సిపల్ అధికారుల దగ్గర కు వెళ్ళండి అంటున్న పోలీసులు?
- మున్సిపల్ అధికారులు కంప్లైంట్ ఇస్తేనే, చర్యలు తీసుకుంటానని పోలీసులు సమాధానం చెప్పినట్లు స్థానికులు తెలిపారు
- తీరా మున్సిపల్ కమిషనర్ కు పిర్యాదు చేయడంతో, సిఎంఎచ్ఓ అధికారి స్థానిక పోలీస్ స్టేషన్ కి పిర్యాదు చేశారు, ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాలి
- గెస్ట్ హౌస్ తీపించి, మునుపటి లాగానే ఇంటిని కిరాయికి ఇస్తే మాకు ఎలాంటి ఇబ్బందులు ఉండవు అంటున్నారు కాలనీ వాసులు
- ఇంతేజార్ గంజ్ పోలీసులు ఇప్పటికైనా స్పందించి, గెస్ట్ హౌస్ ఖాళీ చేయించి, మాకు న్యాయం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

## ఎకో క్లబ్ ఆధ్వర్యంలో పర్యావరణహిత కార్యక్రమాలు





గొల్లపల్లి, నేటిధాత్రి: ఆదర్శ పాఠశాల గొల్లపల్లి యందు ఎకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ రకాల పర్యావరణహిత కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. పర్యావరణహిత కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చేత మొక్కలు నాటించడం, ఘన వ్యర్థ పదార్థాలు వేరు చేయుట, సేంద్రియ ఎరువుల తయారీ, వనరుల పొదుపు నీటి సంరక్షణ తదితర అంశాలలో వివిధ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. అనంతరం మండల కేంద్రంలో పర్యావరణ సంరక్షణ అవగాహన ర్యాలీ నిర్వహించి పాఠశాలలో పర్యావరణ ప్రతిజ్ఞ విద్యార్థులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఈరవేణి రాజ్ కుమార్ మాట్లాడుతూ పాఠశాలలో, ఇంటి వద్ద ప్లాస్టిక్ వినియోగం తగ్గించాలని, చెట్లను సంరక్షించాలని ప్రతి ప్రాంతంలోనూ మొక్కలను విరివిగా నాటి సంరక్షించుకోవాలని, పచ్చని చెట్లే.. ప్రగతికి మెట్లని గుర్తుంచుకోవాలి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఈరవేణి రాజ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ నగేష్, ఎన్ జి సి కన్వీనర్ పెద్దన్న, వ్యవసాయ వృత్తి విద్య ఉపాధ్యాయుడు అభిషేక్, ఉపాధ్యాయులు రమణ, రవికుమార్, రమాదేవి, అర్చన విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## హలో మాదిగ ఛలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతెన చిరంజీవి మాదిగ



కాటారం, నేటిధాత్రి: మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఓరుగల్లు గడ్డమీద జులై 7న, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఆవిర్భవ 30వ వసంతాల సంబరాలను పురస్కరించుకొని మాదిగ మహాజన కవాతును విజయవంతం చేయాలని కాటారం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మంతన్ చిరంజీవి మాదిగ పత్రిక ప్రకటనలో తెలిపారు. మాదిగ జాతిపిత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ స్థాపించి 30 వసంతాలు పూర్తి చేసుకున్న క్రమంలో మాదిగ జాతి ఉనికిని జాతి చాటి చెప్పేలా మాదిగ మహా జన కవాతు కార్యక్రమానికి కొనుకున్నారని చిరంజీవి మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా నిర్వహించే కార్యక్రమానికి కాటారం మండలంలోని ప్రతి మాదిగ బిడ్డతో పాటు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తమ బాధ్యత గా బాబిజీ అధిక సంఖ్యలో కార్యకర్తలను తరలించి కవాతు సభను విజయవంతం చేయాలని చిరంజీవి మాదిగ కోరారు.

## భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేసింది అప్పటి ఇందిరాగాంధీ ప్రభుత్వం

### రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

డెస్క్, నేటిధాత్రి : భారత రాజ్యాంగాన్ని అపహాస్యం చేస్తూ అధికార దుర్వినియోగానికి పాల్పడి దేశ ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసి ఆనాడు జూన్ 25 1975న విధించిన ఎమర్జెన్సీ కి వ్యతిరేకంగా పోరాటం చేసి జైలుకు వెళ్లిన మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్ర జి గారిని శాలువాతో సత్కరించిన మాజీ శాసన సభ్యులు,బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా అధ్యక్షులు కొండేటి శ్రీధర్.

## భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేస్తా

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



భూపాలపల్లి, నేటిధాత్రి : జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భూపాలపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఈ సమావేశంలో ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాల అభివృద్ధి చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను సీఎం రేవంత్ రెడ్డి తో మాట్లాడి నిధులు తీసుకువచ్చాను బాగిర్తిపేట నుండి కోటంచ శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం కు వెళ్లే రోడ్డుకు 35 కోట్లతో త్వరలో రోడ్డు నిర్మాణ పనులు చేపడుతాము గత సంవత్సరం భారీ వర్షాలు కురిసి తెగిపోయిన చెరువులకు కట్టల మరమ్మత్తు కోసం 51 కోట్ల రూపాయలతో మరమ్మతులు చేస్తున్నారు నియోజకవర్గం లోని పాఠశాలల్లో అదనకు తరపతి గదులు సదుపాయాల కోసం 140 కోట్ల రూపాయలు కేటాయించాం మొగుళ్లపల్లి శాయంపేట మండలాలకు అంబులెన్సులు అందుబాటులో లేక ప్రజలు ఆస్పత్రికి వెళ్ళాలి అంటే అనేక ఇబ్బందులకు ఎదుర్కొంటున్నారు కావున వారి అవసర నిమిత్తం రెండు మండలాలకు అంబులెన్సులు కొనివ్వడం జరిగింది రాష్ట్రంలో ఇటీవల అధికారంలోకి వచ్చిన మా కాంగ్రెస్ పార్టీ రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ చేస్తా అని వరంగల్ రైతు డిక్లరేషన్ సభలో రాహుల్ గాంధీ హామీ ఇవ్వడం జరిగింది దానిని ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల రూపాయల రుణమాఫీ ఏకకాలంలో చేస్తామని ఇటీవలే కేబినెట్ లో చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది భూపాలపల్లి నియోజకవర్గంలోని కొంతమంది దళారులు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పిస్తానని ఒక వ్యక్తి దగ్గరుండి 2 లక్షల రూపాయలు వసూలు చేశారు వారిని నేను హెచ్చరిస్తున్నాను ఎంతమంది దగ్గర అయితే డబ్బులు తీసుకున్నారు తిరిగి వారికి నెల రోజుల్లో చెల్లించండి లేదంటే మీకు పైన చట్టపరమైన చర్యలు తీసుకోవడానికి మేము వెనుకడం గత ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు బెడ్ రూమ్ లలో గోల్మాల్ జరిగింది నిజమైన లబ్ధిదారులను గుర్తించి వారికే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తాం కనీసం ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇస్తాం ఇల్లు ఉన్న వేరే స్థలంలో జాగలున్న వారిని కూడా లిస్టుల నుండి తొలగించి నిరుపేదలకు ఇంటి స్థలం లేని వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కేటాయిస్తామని హామీ ఇస్తున్నాను టేకుమట్ల మండల కేంద్రంలో చలివాగు పై ఉన్న వంతెన భారీ వర్షాలకు కూలిపోవడం జరిగింది దాని నిర్మాణం కోసం 5.5 కోట్లతో పనులు చేపట్టడం జరుగుతుంది వచ్చేనెల 10 తేదీ వరకు రాకపోకలు జరుగుతాయి భూపాలపల్లి నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి 30 నుండి 40 లక్షల రూపాయల నిధులు తీసుకురావడం జరిగింది రానున్న రోజుల్లో ప్రతి గ్రామానికి అవసరమైన నిధులు అందిస్తానని హామీ ఇస్తున్నానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యుడు చల్లూరి మాధవ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బుర్ర కొమురయ్య అప్పం కిషన్ లింగయ్య. బాలగోని రమేష్ దాట్ల శ్రీనివాసు కోటగిరి సతీష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ఇష్టరాజ్యంగా 'అక్రమ కట్టడాలు'

## పట్టించుకోని టౌన్ ప్లానింగ్ అధికారులు

మల్కాజిగిరి, నేటిధాత్రి : అక్రమ కట్టడాలకు కేరాఫ్‌గా మారిన మల్కాజిగిరి సర్కిల్... మల్కాజిగిరి సర్కిల్ పరిధిలోని ఆరు డివిజన్ లలో విచ్చలవిడిగా ఇష్టరాజ్యంగా అక్రమ కట్టడాలు వెలుస్తున్న, నిమ్మకు నీరుతున్నట్టు వ్యవహరిస్తున్న టౌన్ ప్లానింగ్ అధికారులు, అక్రమంగా రోడ్లు ఆక్రమించి కట్టడాలు జరుగుతున్నా, అక్రమంగా సెల్లార్లు, బహుళ అంతస్తులు, పెంట్ హౌస్ ల నిర్మాణాలు లెక్కకులేనన్ని జరుగుతున్న, ప్రభుత్వ ఖజానాకు గండ కొట్టి తమ సొంత ఖజానా టౌన్ ప్లానింగ్ అధికారులు నింపుకుంటున్నారని పత్రికలలో ఎన్నో కథనాలు వస్తున్నాయి. వినాయక్ నగర్ డివిజన్



పరిధిలోని సింహాద్రి నగర్, కాకతీయ నగర్, సఫిల్గుడా ప్రధాన రహదారి లో అక్రమంగా సెల్లార్ నిర్మాణం జరుగుతున్న, బహుళ అంతస్తులు నిర్మాణం యదేచ్ఛగా జరుగుతున్న ఏ ఒక్క నిర్మాణాన్ని టౌన్ ప్లాన్ అధికారులు



అడ్డుకున్న పాపాన పోలేదు . మల్కాజిగిరి లో అక్రమంగా ఎన్నో కట్టడాలు జరుగుతున్న టౌన్ ప్లానింగ్ అధికారులు అడ్డుకోకపోవడం చూస్తుంటే ఎవరెవరికి చెందాల్సిన ముడుపులు వారికి చెందుతున్నాయి అనేది స్పష్టంగా అర్థం అవుతుంది. జిహెచ్ఎంసి ఉన్నతాధికారులు మల్కాజ్గిరి నియోజకవర్గం లో జరుగుతున్న అక్రమ కట్టడాలకు అడ్డుకట్ట వేసే ఎంతైనా అవసరం ఉందని ప్రజలు భావిస్తున్నారు.

# సినిధాత్రి

# ప్రభాస్ కల్కి 2898 ఏడీ అత్యధిక షోలు

## అపర్ణ సినిమాస్ రికార్డు

గ్లోబల్ స్టార్ ప్రభాస్ నటిస్తోన్న తాజా మూవీ కల్కి 2898 ఏడీ. నాగ్ అశ్విన్ దర్శకత్వంలో వస్తోన్న ఈ మూవీ వరల్డ్‌వైడ్‌గా జూన్ 27న తెలుగు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది టీం.

ఇప్పటికే ఏపీ, తెలంగాణతోపాటు దేశవ్యాప్తంగా బుకింగ్స్ షురూ అయ్యాయి. హైదరాబాద్‌లో చాలా వరకు మల్టీప్లెక్స్ ఎక్కువ మొత్తంలో షోలు రన్ చేయబోతున్నాయి. కొత్తగా ఓపెన్ చేసిన అపర్ణ సినిమాస్ మల్టీప్లెక్స్ ఓపెనింగ్ డేనే 42 షోలు ఏర్పాటు చేసింది. ఈ అన్ని షోలకు టికెట్లు అమ్ముడుపోవడంతో అరుదైన రికార్డు నమోదు చేసింది. ఇక రానున్న రోజుల్లో ఎలాంటి ఈ చిత్రం ఎలాంటి రికార్డులు క్రియేట్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

కల్కి 2898 ఏడీ మిడ్ వీక్‌లో విడుదలవుతున్నప్పటికీ బుకింగ్స్ షురూ చేసిన కొన్ని గంటలకే నేషనల్ బెల్ట్‌లో హిందీ వెర్షన్ టిక్కెట్స్ సుమారు 13 వేలకుపైగా అమ్ముడయ్యాయని ఇప్పటికే స్టన్నింగ్ వార్త బయటకు వచ్చింది. ఇక కల్కి 2898 ఏడీ అడ్వాన్స్ సేల్స్ ప్రపంచ వ్యాప్తంగా ఇప్పటికే రూ.50 కోట్లు దాటి టాక్ ఆఫ్ ది గ్లోబల్ ఇండస్ట్రీగా నిలిచింది. ఈ చిత్రం ఐమ్యాక్స్, 4%ఇఞ, 3ఐ% ఫార్మాట్లలో కూడా సందడి చేయనుంది.




సైన్స్ ఫిక్షన్ జోనర్‌లో వస్తోన్న ఈ ప్రాజెక్ట్‌ను వైజయంతీ మూవీస్ తెరకెక్కిస్తోంది. ఈ మూవీలో బాలీవుడ్ భామలు దీపికా పదుకొనే, దిశా పటానీ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తుండగా%ొ% బెంగాలీ నటుడు శాశ్వత ఛటర్జీ విలన్‌గా నటిస్తున్నాడు. లెజెండరీ యాక్టర్లు అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, రాజేంద్రప్రసాద్, పశుపతి ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.




# పవన్ కల్యాణ్ విక్టరీ సెలబ్రేషన్స్

## టీజీ విశ్వప్రసాద్ అండ్ టీం

ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్ ను టాలీవుడ్ నిర్మాతలు విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో కలిశారని తెలిసిందే. వీరంతా సినీ పరిశ్రమ తరపున పవన్ కల్యాణ్‌ను అభినందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్‌తోపాటు ఫిల్మ్ ఛాంబర్ అధ్యక్షుడు దిల్ రాజు, నిర్మాతల మండలి అధ్యక్షుడు దామోదరప్రసాద్, నిర్మాతలు అల్లు అరవింద్, సి అశ్వినీదత్, ఏ.ఎం. రత్నం, ఎస్.రాధాకృష్ణ (చినబాబు), బోగవల్లి ప్రసాద్, డి.వి.వి.దానయ్య , సుప్రియ, ఎన్.వి.ప్రసాద్, బన్నీ వాసు, నవీన్ ఎర్నేని, నాగవంశీ, వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.




కాగా పవన్ కల్యాణ్‌ను కలిసిన వారిలో పీపుల్ మీడియా ఫ్యాక్టరీ అధినేత టీజీ విశ్వప్రసాద్ కూడా ఉన్నారు. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అంతేకాదు నగరంలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో పవన్ కల్యాణ్ గ్రాండ్ విక్టరీ వేడుకలను కూడా నిర్వహించారు టీజీ విశ్వప్రసాద్. ఏపీ ఎన్నికల్లో కూటమి విక్టరీ విజయం సాధించడం కోసం కష్టపడ్డవారిని కూడా ఆయన సత్కరించడం విశేషం.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు మారుతి, శ్రీవాస్, శ్రీరామ్ ఆదిత్య, నిర్మాత ఎస్‌కేఎన్, దామోదర ప్రసాద్, నటులు బాలాదిత్య, సప్తగిరి, హైపర్ ఆదితోపాటు ఆర్పీ పట్నాయక్, రామజోగయ్య శాస్త్రి ఉన్నారు. యువహీరోలతోపాటు స్టార్ యాక్టర్లతో సినిమాలు చేస్తూ నిర్మాతగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు టీజీ విశ్వప్రసాద్. ఆయన సారథ్యంలో సక్సెస్‌ఫుల్‌గా వన్ ఆఫ్ ది లీడింగ్ బ్యానర్‌గా కొనసాగుతోంది పీపుల్ మీడియా ఫ్యాక్టరీ.



# తానే ఒక యుద్ధం

సీనియర్ నటి విజయశాంతి పోలీస్ పాత్రలకు పెట్టింది పేరు. కర్తవ్యం, పోలీస్‌లాకప్, శత్రువు, సూర్య ఐపీఎస్.. ఇలా పలు చిత్రాల్లో ఆమె పోలీస్‌గా మెప్పించారు. సుదీర్ఘ విరామం తర్వాత మరోమారు పోలీస్ అధికారి పాత్ర ద్వారా ప్రేక్షకులను ఆమె పలకరించబోతున్నారు. వివరాల్లోకి వెళితే..కల్యాణ్‌రామ్ హీరోగా ప్రదీప్ చిలుకూరి దర్శకత్వంలో ఓ చిత్రం తెరకెక్కుతున్నది.

అశోక్ వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు నిర్మాతలు. ప్రస్తుతం హైదరాబాద్‌లో చిత్రీకరణ జరుగుతున్నది. ఈ సినిమాలో విజయశాంతి వైజయంతీ ఐపీఎస్ పాత్రను పోషిస్తున్నది. సోమవారం ఆమె జన్మదినం సందర్భంగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు. 'వైజయంతీ ఐపీఎస్.. తను పట్టుకుంటే పోలీస్ తుపాకికే ధైర్యం వస్తుంది.

వేసుకుంటే యూనిఫాంకే పౌరుషం వస్తుంది..తానే ఒకయుద్ధం, నేను తన సైన్యం' అంటూ కల్యాణ్‌రామ్ వాయిస్ ఓవర్‌తో ఆమె పాత్రను పరిచయం చేశారు. సోహెల్ ఖాన్, సాయి మంజ్రేకర్, శ్రీకాంత్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: రామ్‌ప్రసాద్, సంగీతం: అజనీష్ లోక్‌నాథ్, నిర్మాతలు: అశోక్‌వర్ధన్ ముప్పా, సునీల్ బలుసు, రచన-దర్శకత్వం: ప్రదీప్ చిలుకూరి.

# పోరుకు సై అంటోన్న ధనుష్, ఎస్‌జే సూర్య

బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్న స్టార్ యాక్టర్లలో కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ ఒకడు. ఓ వైపు శేఖర్ కమ్మల దర్శకత్వంలో కుబేర సినిమాలో నటిస్తుండగా.. షూటింగ్ దశలో ఉంది. మరోవైపు స్వీయ దర్శకత్వంలో ధనుష్ కాంపౌండ్ నుంచి వస్తోన్న మోస్ట్ క్రేజియెస్ట్ మూవీ రాయన్ . నార్త్ మద్రాస్ బ్యాక్ డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రాన్ని తమిళం, తెలుగు భాషల్లో జులై 16న గ్రాండ్‌గా రిలీజ్ చేయనున్నారు.

ఇదిలా ఉంటే తాజాగా మేకర్స్ మరో లుక్ విడుదల చేశారు. రాయన్‌లో కీ రోల్‌లో నటిస్తోన్న ఎస్‌జే సూర్య, హీరో ధనుష్ పోరుకు సై అంటోన్న స్టన్నింగ్ లుక్ నెట్టింట వైరల్ అవుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తోంది. రాయన్‌లో అపర్ణ బాలమురళి, దుషారా విజయన్ ఫీ మేల్ లీడ్ రోల్స్‌లో నటిస్తున్నారు. విలక్షణ నటుడు ప్రకాశ్ రాజ్, విష్ణువిశాల్, కాళిదాస్ జయరామన్, సందీప్ కిషన్, సెల్వ రాఘవన్ ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు.

# మాస్ మ్యూజిక్ జాతర

## రామ్ డబుల్ ఇస్మార్ట్ స్టన్నింగ్ లుక్



పూరీ జగన్నాథ్ కాంపౌండ్ నుంచి సినిమా వస్తుందంటే అంచనాలు ఏ రేంజ్‌లో ఉంటాయో ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. లైగర్ లాంటి భారీ డిజాస్టర్ తర్వాత పూరీ నుంచి వస్తోన్న చిత్రం డబుల్ ఇస్మార్ట్. ఇస్మార్ట్ శంకర్‌కు సీక్వెల్‌గా వస్తోన్న ఈ చిత్రంలో టాలీవుడ్ ఎనర్జిటిక్ యాక్టర్ రామ్ పోతినేని టైటిల్ రోల్‌లో నటిస్తున్నాడు. కావ్య థాపర్ హీరోయిన్‌గా నటిస్తోంది. మేకర్స్ చాలా రోజుల తర్వాత స్టన్నింగ్ అప్‌డేట్ అందించింది పూరీ టీం.

ఈ సారి మాస్ మ్యూజిక్ జాతర ఉండబోతుంది.. వేచి ఉండండి.. అంటూ డబుల్ ఇస్మార్ట్ గెటప్‌లో స్టైలిష్‌గా నడుచుకుంటూ వెళ్తున్న రామ్ లుక్‌ను విడుదల చేయగా.. నెట్టింట వైరల్ అవుతోంది. ఇస్మార్ట్ శంకర్‌కు అదిరిపోయే మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందించిన మెలోడీ బ్రహ్మ మణిశర్మ సీక్వెల్‌కు మరోసారి అదిరిపోయే బీజీఎంను రెడీ చేసినట్టు ఇప్పటివరకు తాజా లుక్ చెప్పకనే చెబుతోంది.

ఈ చిత్రంలో బాలీవుడ్ యాక్టర్ సంజయ్ దత్ విలన్‌గా నటిస్తున్నాడు. ఆగస్టు 15న ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇస్మార్ట్ ఈజ్ బ్యాక్.. ఈ సారి డబుల్ ఇంపాక్ట్.. అంటూ పూరీ టీం ఇప్పటికే శక్తిమంతమైన త్రిశూలంతో డిజైన్ చేసిన పోస్టర్‌తో రామ్ స్టైలిష్ గాగుల్స్ పెట్టుకొని, భుజంపై గన్ పెట్టుకొని ధమ్కీ ఇస్తున్నట్టుగా ఉన్న లుక్ సినిమాపై ఎలా ఉండబోతుందో హింట్ ఇచ్చేస్తుంది.

ధిమాక్కిరికిరి డబుల్ ఇస్మార్ట్ అంటూ రిలీజ్ చేసిన టీజర్ నెట్టింటిని షేక్ చేస్తోంది. పూరీ కనెక్ట్స్ బ్యానర్ తెరకెక్కిస్తోన్న ఈ మూవీ ఆడియో హక్కులను పాపులర్ మ్యూజిక్ లేబుల్ ఆదిత్య మ్యూజిక్ దక్కించుకుంది.

# ఏది మంచి? ఏది చెడు?



పిండిపదార్థాలు ఆరోగ్యకరమైన పోషకాలే! శక్తిని సమకూర్చే శక్తి భాండాగారాలే! అయినా బరువు పెరుగుతామనే భయంతో తినడానికి వెనకాడుతూ ఉంటాం. అయితే ఏ పిండిపదార్థాలు మంచివో, ఏవి చెడ్డవో తెలుసుకుని మసలుకోవాలి.

పిండిపదార్థాలు ప్రధాన పోషకాలు. మనం రోజూ తీసుకునే ఆహారంలో 70% పిండిపదార్థాలే ఉంటాయి. జీర్ణవ్యవస్థ పిండిపదార్థాలను గ్లూకోజ్‌గా మారుస్తుంది. శరీరం ఈ గ్లూకోజ్‌ను కణజాలం, కణాలు, అవయవాల శక్తి కోసం వినియోగిస్తుంది. అత్యంత ముఖ్యమైన, కీలకమైన పిండిపదార్థం గ్లూకోజ్. జీవరాశులన్నీ శక్తి కోసం వాడుకునే సులువైన చక్కెర (మోనోశాఖరైడ్) ఇది. పిండిపదార్థాలు శరీర బరువును కచ్చితంగా పెంచుతాయి. అయితే అనవసరమైన చెడు పిండిపదార్థాలు ఎక్కువగా తీసుకుంటూ, అవసరమైన మంచి పిండిపదార్థాలను పరిమితంగా తీసుకునేవారికి ఈ సమస్య సహజం. కాబట్టి వాటిలో ఏవి మంచి, ఏవి చెడు? అనే విషయం మీద అవగాహన ఏర్పరుచుకోవాలి.

**పిండిపదార్థాలు లోపిస్తే?**

పిండిపదార్థాలు లోపిస్తే ఆ లోపం ఈ లక్షణాల ద్వారా బయల్పడుతుంది. అవేంటంటే....

నీరసం- నోటి దుర్వాసన
మలబద్ధకం
వాంతులు
తలనొప్పిజి
పోషకలోపం

**మంచి పిండిపదార్థాలు (కాంప్లెక్స్ కార్బ్స్)**

వీటిలోని రసాయన రూపం, పీచులను జీర్ణం చేసుకోవడానికి శరీరం ఎక్కువ శక్తిని ఖర్చుచేయవలసివస్తుంది. వీటి నుంచి అందే శక్తి శరీరానికి ఎక్కువ సమయంపాటు ఉపయోగపడుతుంది. మంచి పిండిపదార్థాలలో....

పోషకాలు, పీచు ఎక్కువ
గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువ
తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండుతుంది
శరీరం శక్తిని ఖర్చు చేసుకునే వేగం (మెటబాలిజం) పెరుగుతుంది.

పొట్టు తీయని గోధుమలతో తయారైన బ్రెడ్, రొట్టెలు, తృణధాన్యాలు, ఆకుపచ్చని కూరగాయలు, చిలకడదుంపలు, తాజా పళ్లు ఈ కోవకు చెందినవి.

**చెడు పిండిపదార్థాలు (సింపుల్ కార్బొహైడ్రేట్స్)**

ఇవన్నీ పొట్టు తీసి, పాలిష్ చేసిన పదార్థాలు. వీటిలో సహజసిద్ధ పోషకాలు, పీచు తక్కువ. చెడు పిండిపదార్థాల్లో....

పీచు, పోషకాలు అతి స్వల్పం
గ్లైసెమిక్ ఇండెక్స్ ఎక్కువ
క్యాలరీలు కొవ్వుగా మారతాయి
అత్యధిక గ్లూకోజ్ స్థాయిలు (నీరసం తెప్పిస్తాయి)

చాక్లెట్లు, తీపి పదార్థాలు, తీపి జోడించిన తృణధాన్యాలు, సోడాలు, శీతల పానీయాలు, పొట్టు తీసిన పిండ్లు ఈ కోవకు చెందినవి.

**మేలురకం పిండిపదార్థాలు వీటిలో...**

ఓట్స్‌తో తయారైన బిస్కెట్లు, నారింజ రసం, యాపిల్, కేరట్లు, టమేటాలు, ఎండుద్రాక్ష, ద్రాక్ష, అరటిపండ్లు

ఓట్‌మీల్: ఎక్కువ సమయంపాటు శక్తినిచ్చే నిలకడైన పిండిపదార్థం ఇది. నీళ్లు కలిపి తయారుచేసిన ఒక కప్పు ఓట్‌మీల్‌లో 159 క్యాలరీలు ఉంటాయి. 4 గ్రాములు పీచు, 6 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

యాపిల్: భోజనానికి, భోజనానికి మధ్య తీసుకోవలసిన ఈ అల్పాహార ఫలంలో చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించే 4 గ్రాముల పీచు, పెక్టిన్‌లు ఉంటాయి. మాంసకృత్తులు పుష్కలంగా ఉండే వేరుసెనగపప్పుతో తయారయ్యే వెన్నతో కలిపి తీసుకుంటే ప్రయోజనకరం.

చిలకడదుంపలు: ఇది నిజమైన 'సూపర్ ఫుడ్'. కప్పు చిలకడదుంప ముక్కల్లో 7 గ్రాముల పీచు, అత్యధిక విటమిన్ ఎ, సిలు, 4 గ్రాముల మాంసకృత్తులు ఉంటాయి.

మినుములు: ఒక కప్పు ఉడకబెట్టిన పొట్టు తీయని మినుముల్లో 15 గ్రాముల పీచు, అంతే పరిమాణంలో మాంసకృత్తులు ఉంటాయి. ఇంత పరిమాణంలో పోషకాలు మరే పదార్థంలోనూ ఉండవు.

టమేటాలు: వీటిలో విటమిన్లు, ఖనిజలవణాలు పుష్కలం. పీచుతో పాటు లైకోపీన్ అనే యాంటీఆక్సిడెంటు కూడా వీటిలో ఉంటాయి.

# నీటిని ఇక తినొచ్చు.. ఆకట్టుకుంటున్న రెయిన్ డ్రాప్ కేక్..!



నీరు లేకుండా ప్రాణికోటి నిలువలేదు. అయితే ఇక నీటిని తాగడంతో పాటు తినడం కూడా కండ్లకు కట్టనుంది. జపనీస్ డెజర్ట్ ఈ అసాధారణ, సంప్రదాయేతర ఆవిష్కరణకు వేదిక కానుంది. శాస్త్ర, సాంకేతిక రంగాలే కాకుండా నోరూరించే వినూత్న రుచులకూ జపనీయులు అబ్బురపరిచే ఆవిష్కరణలకు నాంది పలుకుతున్నారు. నీటి చుక్క తరహాలో ఉండే రెయిన్‌డ్రాప్ కేక్‌ను జపనీయులు తయారుచేస్తున్నారు.

రెయిన్‌డ్రాప్ షేప్‌లో ఈ కేక్ కనిపిస్తూ నోరూరిస్తుంది. అయితే నీటితో నిండిఉండే ఈ వినూత్న కేక్ ప్రస్తుతం నెట్టింట హాట్ డిబేట్‌కు కేంద్ర బిందువైంది. ఈ రెయిన్‌డ్రాప్ కేక్‌కు జపాన్ చెఫ్‌లు వినూత్న క్రియేటివ్ టచ్ ఇస్తున్నారు. జపాన్ భాషలో మిజు షింజెన్ మోచిగా పిలిచే ది వాటర్ కేక్‌ను దక్షిణ జపనీస్ ఆల్ప్స్‌లోని కైకోమా పర్వతం నుండి సేకరించిన నీటితో తయారు చేస్తారు.

ఆల్ప్స్ నుండి వచ్చే నీరు సహజంగా అద్భుత రుచి కలిగిఉంటుందని చెబుతారు. ఈ కేక్‌లో వాడే కీలక పదార్థం జున్నును నీటితో మిక్స్ చేస్తారు. రోస్టెడ్ సోయాబీన్ ఫ్లోర్, షుగరీ సిరప్‌తో కలిపి రెయిన్‌డ్రాప్ కేక్‌ను సర్వ్ చేస్తారు. గ్లూటెన్ ఫ్రీ, లో క్యాలరీ డైట్‌ను జపాన్‌లో అధికంగా ఇష్టపడటంతో ఈ కేక్‌కు క్రేజీ డిమాండ్ నెలకొంది.

# ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే..!



ఖాళీ కడుపుతో వర్కవుట్స్ చేస్తే, కడుపు దగ్గర పేరుకునే మొండి కొవ్వు కరుగుతుందనీ, త్వరగా బరువు తగ్గవచ్చని కొందరు అనుకుంటూ ఉంటారు. కానీ దీన్లో నిజమెంత?

ఖాళీ కడుపుతో చేసే వ్యాయామాన్ని ఫాస్టెస్ట్ కార్డియో అంటారు. ఇలా వ్యాయామం చేయడం వల్ల, శరీరం మనం తీసుకున్న ఆహారం నుంచి కాకుండా తనలో పేరుకుని ఉన్న కొవ్వు, కార్బొహైడ్రేట్ల నుంచి శక్తిని సంగ్రహిస్తుందని అనుకుంటాం. కానీ నిజానికి వ్యాయామానికి ముందు సరిపడా పోషకాలు తీసుకోవడం వల్ల సమర్థంగా వ్యాయామం చేయగలగడంతో పాటు కండర నష్టాన్ని అరికట్టగలుగుతాం. అలాగే వ్యాయామం చేయడానికి సరిపడా శక్తి సమకూరి అలసిపోకుండా ఉంటాం. కాబట్టి వ్యయమానికి 45 నిమిషాల ముందు ఒక పండు లేదా స్నాక్ తీసుకోవడం తప్పనిసరి. మరీ ముఖ్యంగా 50 ఏళ్లు పైబడిన వాళ్లు తప్పనిసరిగా వ్యయమానికి ముందు స్నాక్ తినాలి.

ఎలాంటి ఆహారం?

బ్లాక్ కాఫీ లేదా ప్రి వర్కవుట్ కెఫిన్‌ను ప్రివర్కవుట్ డ్రింక్‌గా తీసుకోవచ్చు. కార్బ్స్ తినాలనుకుంటే యాపిల్ లేదా పాలతో పాటు ఒక అరటిపండు లేదంటే కొన్ని డ్రై ఫ్రూట్స్ తీసుకోవచ్చు. తినడానికి ఇష్టపడని వాళ్లు, గ్లూకోజ్, లేదా ఎలక్ట్రొలైట్స్ కలిగిన నీళ్లను వ్యాయామానికి ముందు, వ్యాయామం చేస్తున్నప్పుడు తాగుతూ ఉండాలి.

# ఒక్కో రంగుకు ఒక్కో బెనిఫిట్ ఉందని తెలుసా!



ఆకర్షణీయమైన రంగులతో కూడిన పండ్లు, కూరగాయల్లో విలువైన పోషకాలుంటాయి. వాటిలో ఉండే ఫైటోకెమికల్స్‌ను బట్టి పండ్లు, కూరగాయలకు ఆయా రంగులు సమకూరతాయి. అయితే ఒక్కో రంగుకు కొన్ని నిర్దిష్టమైన ఆరోగ్య ప్రయోజనాలుంటాయి. అవేంటంటే...

ఆకుపచ్చ: ఈ రంగుతో కూడిన పండ్లు, కూరగాయలను తినడం వల్ల జీర్ణశక్తి, కాలేయ పనితీరు మెరుగవుతుంది. దంతాలు, ఎముకలు బలపడతాయి. రోగనిరోధకశక్తి కూడా పెరుగుతుంది. ఇందుకోసం సొర, బీర, బెండ కూరగాయలతో పాటు, జామ, అవకాడొ, ద్రాక్ష మొదలైన పండ్లు తినాలి.

పర్పుల్, నీలం: జ్ఞాపకశక్తి పెరుగుతుంది. గుండె, రక్తనాళాలు, మూత్రాశయాల ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం ద్రాక్ష, చిలగడదుంప, క్యాబేజీ, బీట్‌రూట్ తినాలి.

ఎరుపు: గుండె బలపడుతుంది. వ్యాధినిరోధకశక్తి పెరుగుతుంది. కణ ఉత్పత్తి పెరుగుతుంది. అ?ధిక రక్తపోటు తగ్గడంతో పాటు చర్మపు ఆరోగ్యం మెరుగవుతుంది. ఇందుకోసం రెడ్ క్యాప్సికం, టమాటా, పండు మిరప, చెర్రీ తినాలి.

పసుపు, నారింజ: కీళ్లు, కణజాలాలు, మృదులాస్థి మెరుగుపడతాయి. చర్మపు కొల్లాజెన్ వృద్ధి చెందుతుంది. ఇందుకోసం ఎల్లో క్యాప్సికం, ఆరెంజ్, ఎల్లో జుకినీ, అరటి, దోసపండు తినాలి.

తెలుపు, గోధుమ రంగు: పెద్దపేగులు, పొట్ట ఆరోగ్యం మెరుగవుతుంది. అల్సర్లు తగ్గుతాయి. అసిడిటీ అదుపులోకొస్తుంది. ఇందుకోసం వెల్లుల్లి, ఉల్లి, బంగాళాదుంపలు, చామ దుంపలు తినాలి.

# చలికాలంలో ఈ ఆహారంతో ఆరోగ్యం పదిలం

చలికాలంలో వైరల్ ఇన్ఫెక్షన్లు, దగ్గు, జలుబు వంటివి వేధిస్తుంటాయి. ఈ సీజన్‌లో అధిక కొవ్వు, అల్ట్రా ప్రాసెస్డ్ ఆహారం తీసుకుంటే ఊబకాయ ముప్పుతో పాటు పలు ఆరోగ్య సమస్యలు వెంటాడతాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు. చలికాలం ఆపై పండగ సీజన్‌తో స్వీట్లు సహా ఇష్టమైన వంటకాలను అధికంగా తీసుకోవడం ద్వారా అజీర్తి, మలబద్ధకం వంటి సమస్యలు ఎదురవుతాయని న్యూట్రిషన్ కన్సల్టెంట్ డాక్టర్ మేఘనా పసి పేర్కొన్నారు. ఈ కాలంలో ఇంటిలో తయారుచేసిన స్వీట్స్‌ను పరిమితంగా తీసుకుంటే మేలని చెబుతున్నారు.

ఇంట్లో తయారుచేసుకునే స్వీట్స్‌లో రిఫైన్డ్ షుగర్స్, ఆర్టిఫిషియల్‌గా జోడించే పదార్థాలు, ప్రిజర్వేటివ్‌లు ఉండకపోవడంతో ఆరోగ్యానికి హాని కలగదు. హైడ్రోజనేటెడ్ ఆయిల్స్‌ను కూడా దూరం పెట్టినట్టవుతుంది. ఇక రిఫైన్డ్ షుగర్‌కు బదులు తాజా పండ్ల రసం, డేట్స్, తేనె, బెల్లం వంటి ఇతర ఆరోగ్యకర



ప్రత్యామ్నాయాలను వాడాలని న్యూట్రిషనిస్టులు సూచిస్తున్నారు. ఓట్స్ రబ్డి, యాపిల్ ప్యాన్‌కేక్స్, లౌకి హల్వా, యాపిల్ ఖీర్, డేట్స్, నట్స్ రోల్, అంజీర్ రోల్, రాగి లడ్డు వంటి స్వీట్స్ మేలని డాక్టర్ పసి చెప్పుకొచ్చారు.

మైదాకు ప్రత్యామ్నాయంగా మిల్లెట్ ఫ్లోర్, గోధుమ పిండిని వాడాలని ఫలితంగా ఫైబర్‌తో పాటు అదనంగా ఆహారంలో విటమిన్లు, మినరల్స్‌ను జోడించవచ్చని చెబుతున్నారు. శరీరానికి అవసరమైన తక్షణ శక్తిని సమకూర్చడంతో పాటు ఆరోగ్యకర కొవ్వుల కోసం బాదం, జీడిపప్పు వంటి నట్స్ తీసుకోవాలి. పోషకాలతో కూడిన సమతులాహారాన్ని మితంగా తీసుకోవడం ద్వారా చలికాలంలో ఆరోగ్యకరంగా, రోజంతా చలాకీగా ఉండవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.

# బరువు తగ్గడానికి ఇదొక సులువైన మార్గం!

మొలకెత్తిన విత్తనాల్లో పీచుపదార్థం అధికంగా ఉంటుంది. దీని వల్ల బరువు తగ్గాలనుకునేవారు ప్రతి రోజూ వీటిని తింటే మంచిది. వంద గ్రాముల మొలకెత్తిన గింజలు తింటే.. వంద కేలరీలు వస్తాయి. పైగా తిన్న ఈ ఆహారం సులువుగా జీర్ణం అవుతుంది. మొలకెత్తిన గింజల్ని సూపర్ ఫుడ్ అని పిలుస్తారు. ఇందులో ప్రొటీన్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలం.

డయాబెటిస్ ఉండే వాళ్లు వీటిని తినొచ్చు.

కడుపులో ఎలాంటి సమస్య రాదు. మన దినచర్యలో భాగం చేసుకుంటే కొవ్వుపదార్థం పెరగదు.

శరీరంలో ఉండే టాక్సిన్స్‌ను పోగొట్టే గుణం వీటికి ఉంది. దీని వల్ల కడుపు శుభ్రం అవుతుంది. ముఖ్యంగా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది.

కంటికి సంబంధించిన సమస్యలు దరిచేరవు.

వీటిలో ఉండే సి విటమిన్ ఉంటుంది. ఇది జుట్టు పెరుగుదలకు



ఉపయోగపడుతుంది.

గర్భిణులు తినాల్సిన ముఖ్యమైన ఆహారం ఇది. బిడ్డకు శక్తి ఇవ్వటంతో పాటు గర్భిణి ఆరోగ్యానికెంతో మంచిది. విటమిన్- బి ఉండటం వల్ల చర్మం మృదువుగా తయారవుతుంది. యంగ్‌లుక్ ఉంటుంది.

# ఉదయాన్నే ఖర్జూరం తింటే ఎన్ని ఉపయోగాలో..!



ఖర్జూరం బలవర్ధకమైన ఆహారమనే విషయం మనందరికీ తెలిసిందే! అయితే ఈ పండులోని పోషకాల నుంచి పరిపూర్ణ లాభం పొందాలంటే, వాటిని ఉదయాన్నే తినడం అలవాటు చేసుకోవాలి.

ఐరన్: ఖర్చూరాల్లో ఐరన్ ఎక్కువగా ఉంటుంది. అనీమియాను నివరించడంతో పాటు, శరీరంలో రక్తప్రసరణ మెరుగ్గా ఉండాలంటే ఖర్జూరాలు తింటూ ఉండాలి.

అలసట: పొద్దునే ఆవరించే అలసట, నిస్సత్తువలు దూరం కావాలంటే ఉదయాన్నే ఖర్జూరాలు తినాలి.

పోషకాలు: ఖర్జూరాల్లో పొటాషియం సమృద్ధిగా ఉంటుంది. అధిక రక్తపోటుతో బాధపడేవారికి వీటితో ఫలితం ఉంటుంది.

ఎముకలు దృఢం: ఖర్జూరాల్లో విటమిన్ సితో పాటు, మెగ్నీషియం, క్యాల్షియం, ఫాస్ఫరస్ లాంటి ఎముకల దృఢత్వానికి తోడ్పడే పోషకాలన్నీ ఉంటాయి.

చెడు కొలెస్ట్రాల్: ఖర్జూరాలు శరీరంలో చెడు కొలెస్ట్రాల్ మోతాదును తగ్గించడం ద్వారా గుండెకు రక్షణ కల్పిస్తాయి.



# ఢిల్లీలో బిజీగా సీఎం రేవంత్

## నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జి విచారణకు డిమాండ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ కాంగ్రెస్ పెద్దలతో పాటు, కేంద్ర మంత్రులను కలుస్తున్నారు. వివిధ సమస్యలను ప్రస్తావిస్తూ వాటి కోసం మంత్రులను అభ్యర్థిస్తున్నారు. ఈ క్రమంలో నీట్ అవకతవకలపై సిట్టింగ్ జడ్జ్‌తో విచారణ జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పరీక్ష నిర్వహణలో కేంద్రం విఫలం అయిందని మండిపడ్డారు. సీబీఐ విచారణ సరిపోదని చెప్పారు. కోట్లాదిమంది విద్యార్థుల భవిష్యత్తుకి సంబంధించిన అంశం, కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రధాని మోదీ మౌనం వహించడం సరికాదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. మరోవైపు ఇటీవలే కాంగ్రెస్‌లో చేరిన మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి అధికారికంగా కాంగ్రెస్‌లో చేరారు. ఏఐసీసీ కేంద్ర కార్యాలయంలో పోచారం శ్రీనివాస్ రెడ్డికి కండువా కప్పి పార్టీలోకి ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే ఆహ్వానించారు. ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డిని పార్టీ కార్యాలయానికి సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారు. ఖర్గే, రాహుల్ గాంధీ, కేసీ వేణుగోపాల్‌కు పోచారం శ్రీనివాస్ రెడ్డిని రేవంత్ రెడ్డి పరిచయం చేశారు. అలాగే ఏఐసీసీ అగ్రనేతలతో రేవంత్ సమావేశం కానున్నారు. మంత్రివర్గ విస్తరణ, టీపీసీసీ అధ్యక్ష ఎంపిక, తదితర కీలక అంశాలపై చర్చించే అవకాశాలు ఉన్నాయి. సాయంత్రం హైదరాబాద్ తిరిగి రానున్నారని సమాచారం.తన రాజకీయ జన్మ మొదలైంది కాంగ్రెస్‌తోనే, చివరకు ముగిసేది కాంగ్రెస్‌లోనే అని ఎమ్మెల్యే పోచారం ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఎన్టీఆర్ పిలుపుతో టీడీపీలో చేరా, పదేళ్ళ కేసీఆర్ నాయకత్వంలో పనిచేశానని అన్నారు. కాంగ్రెస్‌లో తిరిగి చేరడం సంతోషంగా ఉందని చెప్పారు. ఆరునెలలుగా పరిపాలనను గమనిస్తున్నా, అంకితభావంతో రేవంత్ నడుపుతున్నారని వివరించారు. రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన అందిస్తున్నారని కొనియాడారు. రైతులకు



మంచి జరగాలనే రేవంత్ రెడ్డి నాయకత్వాన్ని బలపరుస్తూ తాను, తన అనుచరులు మొత్తం కాంగ్రెస్‌లో చేరారు అని పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే మంత్రివర్గ విస్తరణలో పోచారంకు స్థానం ఉందంటూ ప్రచారం సాగుతోంది.

# ఎన్‌డిఎకు షాక్

- స్పీకర్ పదవికి పోటీని పెట్టిన కాంగ్రెస్
- ఓంబిర్లాకు పోటీగా కొడికున్నల్ సురేశ్ నామినేషన్
- నేడు స్పీకర్ ఎన్నికకు ఓటింగ్

**న్యూఢిల్లీ,నేటిధాత్రి:**
దేశ చరిత్రలో తొలిసారి స్పీకర్ ఎన్నికకు పోటీ జరుగుతోంది. అధికార ఎన్‌డిఎ ఏకపక్ష నిర్ణయానికి వ్యతిరేకంగా ఇండియా కూటమి సై అంటోంది. లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్డీయే అభ్యర్థిగా ఓం బిర్లా ఏకగ్రీవం అవుతారని భావించిన బీజేపీ, ఎన్డీయే కూటమికి విపక్ష కాంగ్రెస్ భారీ షాక్ ఇచ్చింది. సంఖ్యా బలం తక్కువున్నా.. కాంగ్రెస్ పార్టీ స్పీకర్ పదవికి అభ్యర్థిని నిలిపింది. ఈ మేరకు కేరళ నుంచి 8సార్లు ఎంపీగా గెలుపొందిన కొడికున్నిల్ సురేష్‌ను ఇండియా కూటమి నుంచి స్పీకర్ అభ్యర్థిగా ప్రకటిస్తూ కాంగ్రెస్ నిర్ణయించింది. ఆయన మంగళవారం తన నామినేషన్ దాఖలు చేశారు. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షానికి అప్పగించాలన్న సంప్రదాయాన్ని బీజేపీ తుంగలో తొక్కుతోందని రాహుల్ ఆరోపించారు. ఇకపోతే సీనియార్టీ ప్రకారం సురేశ్ ప్రోటెం స్పీకర్ కావాల్సి ఉన్నా, అధికార ఎన్‌డిఎ కూటమి ఒడిషాకు చెందిన మరో సీనియర్ భర్తృహరిని ఎంపిక చేసింది. ఈ నిర్ణయంపై ఇండియా కూటమి ఆగ్రహంతో ఉంది. ఈ క్రమంలో కనీసం డప్యూటి స్పీకర్ పదవి ఇవ్వాలని కాంగ్రెస్ కోరుతోంది. డిప్యూటి పదవిని తమకే ఇవ్వాలని ఆయన డిమాండ్ చేస్తున్నారు. అయితే సయోధ్య కుదరకపోవడంతో దేశ చరిత్రలో తొలిసారిగా లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగనుంది. ఇప్పటికి వరకు జరిగిన లోక్‌సభ స్పీకర్ పదవులన్నీ ఏకగ్రీవం అయ్యాయి. కాగా 75 ఏళ్ళ దేశ చరిత్రలో లోక్‌సభ స్పీకర్ పదవికి ఎన్నిక జరగడం ఇదే తొలిసారి కానుంది. తొలుత స్పీకర్ ఎన్నికను ఏకగ్రీవం అవుతుందని భావించారు. కానీ స్పీకర్ ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ మెలిక పెట్టింది. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఇండియా కూటమి సభ్యులతో జరిపిన చర్చల్లో.. డిప్యూటీ స్పీకర్ పదవిని విపక్షాలకు ఇస్తే స్పీకర్‌కి మద్దతు తెలుపుతామని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. దీంతో డిప్యూటీ స్పీకర్ పదవి ఇచ్చేందుకు ఎన్డీయే కూటమి దాదాపు అంగీకరించినట్లు వార్తలు వచ్చాయి. కానీ, కాంగ్రెస్ అనూహ్యంగా అభ్యర్థిని పోటీలో నిలిపింది. దీంతో స్పీకర్ పదవికి తొలిసారి పోటీ జరుగబోతున్నది. తొలిసారి ప్రతిపక్ష అభ్యర్థిగా కొండికునాల్ సురేశ్ పోటీపడుతున్నారు. కాగా ఎన్ డిఏ అభ్యర్థిగా ఓమ్ బిర్లా పోటీపడుతున్నారు. నామినేషన్ల ప్రక్రియ మధ్యాహ్నం 12.00 గంటలకు ముగిసింది. ప్రతిపక్ష ఇండియా బ్లాక్ తో మోడీ నేతృత్వంలోని ఎన్ డిఏ ప్రభుత్వం డిప్యూటీ స్పీకర్ విషయంలో ఓ అంగీకారానికి రాలేకపోయింది. దాంతో స్పీకర్ పదవికి పోటీ నెలకొంది. 18వ లోక్ సభ తొలి రోజు సమావేశంలో ప్రధాని నరేంద్ర మోడీ సహా 262 మంది కొత్తగా ఎన్నికయిన ఎంపీలు ప్రమాణస్వీకారం చేశారు. కాగా మిగతా 281 మంది కొత్త ఎంపీలు మంగళవారం ప్రమాణ స్వీకారం చేసారు. వారిలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, సమాజ్ వాదీ పార్టీ నాయకుడు అఖిలేశ్ యాదవ్ ఉన్నారు.స్పీకర్ ఎన్నిక బుధవారం జరుగనున్నది. ఇదిలావుండగా ఇండియా బ్లాక్ కు చెందిన ఎంపీలు పార్లమెంటు లోపల, వెలుపల 'ప్రజాస్వామ్యాన్ని కాపాడండి' అన్న నినాదాలతో, రాజ్యాంగం ప్రతులను పట్టుకుని నిరసన తెలిపారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జూన్ 27 న ఉభయ సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే ప్రక్రియ కొనసాగనున్నది. వచ్చే వారం ఉభయ సభలలో ప్రధాని మోడీ చర్చలపై సమాధానాలు ఇవ్వనున్నారు.



## ఎవరూ తొందరపడకండి ఎమ్మెల్యేలతో కేసీఆర్ లంచ్ దీఔటింగ్



# భవిష్యత్ బీఆర్ఎస్‌దే

**హైదరాబాద్,నేటిధాత్రి:**
మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తెలిపారు. భవిష్యత్ మనదేనని వారికి భరోసా ఇచ్చారు. సిద్దిపేట జిల్లా ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, కేపీ వివేకానంద గౌడ్, మాగంటి గోపీనాథ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్, ఎమ్మెల్సీలు శేరి సుభాశ్ రెడ్డి, దండె విఠల్, మాజీ ఎమ్మెల్యేలు జోగు రామన్న, నాయకులు క్యామ మల్లేశ్, రావుల శ్రీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కలిసి లంచ్ చేసిన కేసీఆర్.. బీఆర్ఎస్ పార్టీలో జరుగుతున్న పరిణామాలపై చర్చించారు. ఎవరూ తొందరపడొద్దని సూచించారు. ఇలాంటి పరిణామాలు ఆనాటి వైఎస్ హయాంలోనే జరిగాయని.. అయినా మనం భయపడలేదని కేసీఆర్ గుర్తు చేశారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి పార్టీ మారడాన్ని పెద్దగా పట్టించుకోవాల్సిన అవసరం లేదని సూచించారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్‌కు వచ్చే నష్టం ఏమీ లేదని స్పష్టం చేశారు. రేపట్నుంచి వరుసగా ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో భేటీలు ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో రేవంత్ రెడ్డి విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ పూర్తిగా దెబ్బతిన్నదని అన్నారు. భవిష్యత్తులో మనకు మంచి రోజులు వస్తాయని తెలిపారు.

# ఎమ్మెల్యే సంజయ్ చేరికతో పార్టీలో చిచ్చు

**హైదరాబాద్,నేటిధాత్రి:**
కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తన రాజీనామాపై వెనక్కి తగ్గినట్లు సమాచారం. జీవన్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు జీవన్‌రెడ్డి నివాసంలో ఏకాంత చర్చలు జరిపారు. సీఎం హైదరాబాద్‌కు వచ్చి మాట్లాడిన తర్వాత మీరు ఏం నిర్ణయం తీసుకున్నా అది మీ ఇష్టం. అప్పటి దాకా మా మాట వినాలని శ్రీధర్ బాబు, భట్టి కోరారు. అనంతరం పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్‌తో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఫోన్‌లో మాట్లాడించారు. కేసీతో ఫోన్లో మాట్లాడిన తర్వాత జీవన్ రెడ్డి తన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారు. అయితే జీవన్ రెడ్డికి కేసీ వేణుగోపాల్ మంత్రి పదవి ఆఫర్ చేసిట్లు తెలిసింది. అందుకే ఆయన రాజీనామా విషయంలో వెనక్కి తగ్గారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. కాగా, జగిత్యాల బిఆర్ఎస్ ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై జీవన్ రెడ్డి ఆగ్రహంగా ఉన్నారు. ఆయన చేరికపై పార్టీ అధిష్ఠానం కనీసం తనకు సమాచారం ఇవ్వకపోవడంతో అసనం వ్యక్తంచేశఋరు. ఈ నేపథ్యంలో తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానని స్పష్టం చేశారు. 2014లో జీవన్‌రెడ్డి చేతిలో ఓడిపోయిన సంజయ్.. ఆ తర్వాత జరిగిన 2018, 2023 ఎన్నికల్లో ఆయనపై విజయం సాధించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకోవడంపై అలకబూని.. ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తానంటూ ప్రకటన చేసిన ఎమ్మెల్సీ టీ.జీవన్‌రెడ్డిని బుజ్జగించేందుకు ఏఐసీసీ ఏకంగా మంత్రి పదవి ఇస్తామంటూ ఆఫర్ ఇచ్చింది. ఈ మేరకు కాంగ్రెస్ హైకమాండ్ నుంచి జీవన్ రెడ్డికి ఆఫర్ వచ్చినట్టు తెలుస్తోంది. ఈ విషయంపై స్వయంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు ఇద్దరూ జీవన్ రెడ్డి నివాసానికి వెళ్లి చర్చలు జరిపారని సమాచారం. మ్మెల్సీ పదవికి జీవన్ రెడ్డి రాజీనామా చేయకుండా ఇరువురు నేతలు మంతనాలు కొనసాగించారు. ఇందులో భాగంగానే పార్టీ మంత్రి పదవిని ఆఫర్ చేస్తోంది. ఈ మేరకు ఏఐసీసీ కూడా సుముఖంగా ఉంది. కాగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని బుజ్జగించేందుకు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇంఛార్జి దీపాదాస్ మున్షీ కూడా రంగంలోకి దిగారు. ఫోన్ చేసి మాట్లాడారు. రాజీనామా నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ వచ్చాక అన్ని విషయాలు మాట్లాడుతామని మున్షీ హామీ ఇచ్చినట్టు తెలుస్తోంది. మరోవైపు అందుబాటులో ఉన్న పార్టీ సీనియర్లు రాజీనామా ఆలోచనను విరమించుకోవాలని జీవన్ రెడ్డిని కోరుతున్నారు. కాగా బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ సంజయ్‌కుమార్‌ను కాంగ్రెస్‌లో చేర్చు కోవడంపై జీవన్‌రెడ్డి కినుక వహించిన విషయం తెలిసిందే. తీవ్ర అసంతృప్తికి గురైన ఆయన రాజీనామాకు సిద్ధమయ్యారు. నాలుగు దశాబ్దాలుగా క్రియాశీల రాజకీయాల్లో ఉన్న తనను మాటమాత్రంగానైనా సంప్రదించకుండా తన సొంత నియోజకవర్గంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేను పార్టీలో చేర్చుకోవడాన్ని ఆయన ఆక్షేపించారు. ఇది తనను అగౌరవపరిచినట్లేనని ఆయన ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సమాచారం. జగిత్యాల కాంగ్రెస్ నాయకులే కాకుండా ఇతర జిల్లాలకు చెందిన వందలాది కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు సైతం సోమవారం ఉదయమే జీవన్‌రెడ్డి నివాసానికి చేరుకున్నారు. రాత్రి వరకూ అక్కడే ఉండి జీవన్‌రెడ్డి ఆవేదనలో పాలుపంచుకున్నారు.

# డ్రగ్స్ విషప్రయోగంతో సమానం



**హైదరాబాద్,నేటిధాత్రి:**
రాష్ట్రంలో డ్రగ్స్ నిర్మూలనకు తమ ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తోందని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఈ విషయంపై ఏ స్థాయిలో అయినా నిర్ణయాలు తీసుకునేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. హైదరాబాద్ నెక్లెస్‌రోడ్డులో జలవిహార్ వద్ద డ్రగ్స్ నిర్మూలన ర్యాలీని ఆయన ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. డ్రగ్స్ వినియోగం విషప్రయోగం లాంటిది.. ఇది అత్యంత ప్రమాదకరం. కుటుంబ వ్యవస్థలను విచ్చిన్నం చేస్తుంద
ని అన్నారు. డ్రగ్స్ సరఫరా చేస్తున్న సంఘ విద్రోహశక్తుల చేతిలో యువత జీవితాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తెలిసీ తెలియని వయసులో వాటి బారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. కొందరు కావాలనే తమ అక్రమ సంపాదన కోసం యువతకు డ్రగ్స్ అంటగడుతున్నారు. దేశాన్ని బలహీనపరిచేందుకు దేశద్రోహులు చేస్తున్న ప్రయత్నంగానూ దీన్ని చూడొచ్చని అన్నారు. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత మనపైనే ఉంది. డ్రగ్స్ నిర్మూలనకు నార్కోటిక్ బ్యూరోకు ఎంత బడ్జెట్ అయినా
కేటాయిస్తాం. వాటి వినియోగం, రవాణా లేకుండా చేయాల్సిన బాధ్యత ఆ అధికారులదే. పోలీసులు, ప్రభుత్వ యంత్రాంగమే కాకుండా ప్రజల నుంచి కూడా సహకారం అందాలి. డ్రగ్స్ సరఫరా చేసేవారు ఎక్కడున్నా అరెస్ట్ చేసే శక్తి సామర్థ్యాలు పోలీసు వ్యవస్థకు ఉన్నాయి. పోలీసులకు సమాచారం ఇచ్చే వ్యవస్థను బలోపేతం చేసుకోవాలని సూచించారు. అన్ని గ్రామాల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు వేయాలి. కొత్త వ్యక్తులపై ఎల్లప్పుడూ నిఘా ఉంచాలి. తాత్కాలిక సంతోషాలకు విద్యార్థులు బలి కావొద్దు. వారు అడ్డదారులు తొక్కితే కుటుంబంతో పాటు సమాజం మొత్తం బాధపడాల్సి ఉంటుందని భట్టి విక్రమార్క అన్నారు. కార్యక్రమంలో సిఎస్ శాంతికుమారి, పలువురు పోలీస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# రోడ్డెక్కిన వృద్ధులు

**జోగులాంబ గద్వాల,నేటిధాత్రి:**
పింఛన్ పెంచి ఇస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినా ఊసే ఎత్తడం లేదని పండుటాకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం జోగులాంబ గద్వాల జిల్లా అయిజ పట్టణంలోని పాత బస్టాండ్ సమీపంలో గద్వాల రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ.. రేవంత్ సర్కారు వచ్చాక నెల ముగుస్తున్నా పింఛన్ డబ్బులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.
అసెంబ్లీ ఎన్నికల సమయంలో రూ.2 వేలు ఉన్న పింఛన్‌ను రూ.4 వేలు, రూ.4 వేలు ఉన్న దివ్యాంగులకు పింఛన్ రూ.6 వేలు అందిస్తామని ప్రకటించిన తర్వాత రేవంత్ సీఎం అయి ఏడు నెలలు కావస్తున్నా ఇవ్వడం లేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో నెలనెలా మొదటి వారంలోనే పింఛన్లు చేతికి అందేవని గుర్తు చేశారు. కానీ కాంగ్రెస్ వచ్చిన కాడి నుంచి డబుల్ చేస్తామన్న పింఛన్ల సంగతి దేవుడెరుగు పాతవి కూడా సమయానికి అందించడం లేదన్నారు. వీరికి బీజేపీ నాయకులు సంఘీభావం తెలిపారు. ధర్నాతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న ఎస్సై విజయ భాస్కర్ ఘటనా స్థలానికి చేరుకొని వారితో మాట్లాడి నచ్చజెప్పడంతో ఆందోళన విరమించారు.

# ఫ్లైయాష్ తరలింపులో అక్రమాలు

**కరీంనగర్,నేటిధాత్రి:**
మంత్రి పొన్నం ప్రభాకర్ అవినీతికి పాల్పడ్డాడంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ముందుగా తాను ఎలాంటి అవినీతి చేయలేదని పేర్కొంటూ తడి బట్టలతో దేవుడి ఫోటో ముందు పాడి కౌశిక్ రెడ్డి ప్రమాణం చేశారు. తాను ఎక్కడా ఒక్క అవినీతి చేయలేదని.. చేసే అవసరం కూడా తనకు లేదని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి పొన్నం ప్రభాకర్‌కు సవాలు విసిరారు. బుధవారం మధ్యాహ్నం 12 గంటలకు అపోలో వెంకటేశ్వర స్వామి దేవాలయానికి వచ్చి తన నిజాయతీని నిరూపించుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కు కౌశిక్ రెడ్డి సవాలు విసిరారు. ఫ్లైయాష్ తరలింపు, ఓవర్‌లోడ్ లారీల నుంచి డబ్బులు తీసుకోలేదని దేవుడి మీద ప్రమాణం చేయాలన్నారు. ఒకవేళ నువ్వు రాకపోతే అన్ని స్కామ్‌లు చేసినట్లు, అక్రమంగా వేల కోట్ల రూపాయలు దోచుకున్నానని ఒప్పుకున్నట్లేనని స్పష్టం చేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై పాడి కౌశిక్ రెడ్డి చేసిన ఆరోపణలపై ఇటీవల కాంగ్రెస్ నేత ప్రణవ్‌బాబు స్పందించారు. కౌశిక్ రెడ్డి ఎలాంటి అవినీతి చేయకపోతే చెల్పూరు హనుమాన్ టెంపుల్‌కు వచ్చి ప్రమాణం చేయాలని సవాలు విసిరారు. ఈ సవాలును స్వీకరించిన కౌశిక్ రెడ్డి ఇవాళ చిల్పూరు వెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ క్రమంలో పెద్ద ఎత్తున కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తరలివచ్చారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు కౌశిక్ రెడ్డిని వీణవంకలోనే హౌస్ అరెస్టు చేశారు. దీంతో అక్కడ ఉద్రిక్త పరిస్థితులు నెలకొంది. ఈ క్రమంలో వీణవంకలోని తన ఇంట్లోనే కౌశిక్ రెడ్డి ప్రమాణం చేసి తన నిజాయతీని రుజువు చేసుకున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్‌పై కౌశిక్‌రెడ్డి చేసిన ఆరోపణలకు ఇటీవల కంగ్రెస్ నేత ప్రణవ్ కౌంటర్ ఇచ్చారు. చెల్పూరు హనుమాన్ టెంపుల్ దగ్గరకు రావాలని సవాలు విసిరారు. ఈ సవాలును పాడి కౌశిక్ రెడ్డి స్వీకరించారు.

# విద్యుత్ విచారణ కమిషన్ రద్దు చేయండి

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణలో విద్యుత్ కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హైకోర్టును ఆశ్రయించారు. ఆ కమిషన్‌ను రద్దు చేయాలని రిట్ పిటిషన్ దాఖలు చేశారు.
జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్ ఏర్పాటు సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా ఉందని ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. నిబంధనల మేరకే విద్యుత్ కొనుగోలు జరిగిందని పునరుద్ఘటించారు. జస్టిస్ నరసింహారెడ్డి ప్రెస్‌మీట్లు పెట్టి మరీ ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఈ కేసులో కమిషన్, జస్టిస్ నరసింహారెడ్డి, ఎనర్జీ విభాగాలను ప్రతివాదులుగా ఉన్నారు. తెలంగాణలో గత పదేండ్ల కాలంలో జరిగిన విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై విచారణ జరిపేందుకు గత మార్చి 14న రాష్ట్ర ప్రభుత్వం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఏకసభ్య విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్- 1952 కింద ఏర్పాటైన ఈ కమిషన్ ఇప్పటికే విచారణను ప్రారంభించి,తెలంగాణ విద్యుత్తు సంస్థలకు చెందిన దాదాపు 25 మంది అధికారులను, మాజీ అధికారులను విచారించింది. దీంతో పాటు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను కూడా ఈ నెల 15వ తేదీలోపు వివరణ ఇవ్వాలని కోరుతూ నోటీసులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో కేసీఆర్ 12 పేజీల సుదీర్ఘ లేఖను ఈ నెల 15వ తేదీన కమిషన్‌కు పంపించారు. తెలంగాణలో విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలు, కొత్త థర్మల్ పవర్ ప్లాంట్ల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం వేసిన విచారణ కమిషన్ చెల్లదని కేసీఆర్ ఆ లేఖలో స్పష్టంచేశారు. ఎంక్వైరీ కమిషన్ బాధ్యతలు స్వీకరించిన హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ నర్సింహారెడ్డికి ఈ అంశాలపై విచారణ జరిపే అర్హత లేదని తేల్చిచెప్పారు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి వెంటనే స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నర్సింహారెడ్డికి కేసీఆర్ విజ్ఞప్తిచేశారు. మిషన్ టర్మ్స్ అండ్ రిఫరెన్సెస్‌లో ప్రభుత్వం పేర్కొన్న అంశాలకు, జస్టిస్ నర్సింహారెడ్డి విలేకరుల సమావేశంలో చేసిన వ్యాఖ్యలకు కేసీఆర్ ఆ లేఖలో సూటిగా, దీటుగా బదులిచ్చారు. 'న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీలు వెలువరించిన తీర్పులపై ఎంక్వైరీ కమిషన్ ఏర్పాటు చట్ట విరుద్ధమని, హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిగా వ్యవహరించిన మీరు ప్రభుత్వానికి సూచించకుండా, విచారణ కమిషన్ బాధ్యతలు స్వీకరించడం విచారకరం. చట్టవిరుద్ధంగా విచారణ ప్రారంభించడమే కాకుండా, అనేక విషయాలను సమగ్రంగా పరిశీలించకుండానే సమావేశం నిర్వహించి, పలు అంశాలపై అసంబద్ధమైన వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరం. చివరికి న్యాయ ప్రాధికార సంస్థలైన ఈఆర్సీల అధికార పరిధి గురించి చట్టంలో ఏముందో కూడా గమనించకుండా మీరు మాట్లాడారు' అని కేసీఆర్ తీవ్రంగా ఆక్షేపించారు. ఇదిలావుంటే భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌కు హైకోర్టులో ఊరట లభించింది. రైలు రోకో కేసులో.. తదుపరి ఉత్తర్వుల వచ్చే వరకూ విచారణపై కోర్టు స్టే విధించింది. విచారణను వచ్చే నెల 23కు వాయిదా వేసి.. ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. 2011లో రైలురోకోకు కేసీఆర్ పిలుపునివ్వడంతో కేసు నమోదైంది. ప్రజాప్రతినిధుల కోర్టులో తనపై ఉన్న కేసు కొట్టివేయాలని కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. రోకో కార్యక్రమంలో తాను ఎక్కడా లేనని పిటిషన్ వేశారు.

# రేవంత్ ది నీతిమాలిన చర్య

- రేవంత్ తీరుపై మండిపడ్డ కెటిఆర్
- పార్టీ మారిన వారిపై అనర్హత వేటు వేయాలి
- స్పీకర్‌ను టైమ్ కోరినట్లు జగదీశ్ రెడ్డి వెల్లడి



**హైదరాబాద్,నేటిధాత్రి:**
పార్టీ ఫిరాయింపులకు పాల్పడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకుంటున్న రేవంత్ తీరును ఎక్స్ వేదికగా కేటీఆర్ ఎండగట్టారు.ప్రచారంలో నీతులు మాట్లాడిన రేవంత్ రెడ్డి.. ప్రభుత్వంలోకి వచ్చాన నీతిమాలిన పనులు చేస్తున్నారని విమర్శించారు. ఒక పార్టీ తరపున గెలిచి మరో పార్టీలో చేరడం నేరం. ఎమ్మెల్యేలు పార్టీ మారితే రాళ్లతో కొట్టిచంపమన్నారు. రాజీనామా చేయకుండా ఇతర పార్టీల్లో చేరితే ఊళ్లనుంచే తరిమికొట్టమన్నారు. కానీ ఇవాళ రేవంత్ రెడ్డినే.. బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇండ్లకు వెళ్లి మరీ కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్నారు. ఏ ఎమ్మెల్యేనైనా రాజీనామా చేయకుండా పార్టీ ఫిరాయిస్తే.. రాళ్లతో కొట్టించే బాధ్యత తీసుకుంటా అన్నది మీరే. అందుకే జవాబు చెప్పాల్సింది కూడా మీరే అని రేవంత్ రెడ్డిని ఉద్దేశించి కేటీఆర్ ప్రశ్నించారు. ఇదిలావుంటే బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లిన ఎమ్మెల్యేలపై సూర్యాపేట బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి మండిపడ్డారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల సభ్యత్వాలు రద్దు కావాల్సి ఉందన్నారు. హైదరాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. చట్టం ప్రకారం డాక్టర్ సంజయ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి సభ్యత్వాలు రద్దు కావాలి. ఆ ఇద్దరు ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్ ఇచ్చేందుకు స్పీకర్‌ను సమయం కోరాం. వెసులుబాటు చూసుకొని సమయం ఇస్తానని స్పీకర్ చెప్పారు. స్పీకర్ న్యాయంగా సమయం ఇస్తారని ఆశిస్తున్నాం. అనర్హత పిటిషన్లపై ఈ నెల 27న హైకోర్టులో విచారణ ఉంది. కాంగ్రెస్ పార్టీ దేశ ప్రజలను వంచిస్తోంది. రాహుల్ కాంగ్రెస్‌ది ఒక విధానం.. రేవంత్ కాంగ్రెస్‌ది మరో విధానం. గత పదేండ్లలో ఫిరాయింపులను ప్రోత్సహించింది బీజేపీ. బీజేపీకి తోకగా తెలంగాణ పీసీసీ వ్యవహరిస్తోంది అని జగదీశ్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బాన్సువాడ, జగిత్యాల ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, సంజయ్.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్‌పై గెలుపొందారు. వీరిద్దరిని రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిపై గులాబీ శ్రేణులు మండిపడుతున్నారు. ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోం

**హైదరాబాద్,నేటిధాత్రి:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డివి అన్నీ గోబెల్స్ ప్రచారాలు అని బీఆర్ఎస్ మాజీ ఎంపీ వినోద్ కుమార్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. తప్పుడు ప్రచారాలు చేస్తూ ఊరుకోం అని రేవంత్‌ను వినోద్ కుమార్ హెచ్చరించారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియాతో మాట్లాడారు. సైనిక్ స్కూల్ కోసం కేసీఆర్ ఎంతో ప్రయత్నించారు. కేసీఆర్ రాసిన లేఖలన్నీ ఇప్పటికీ ఉన్నాయి. సైనిక్ స్కూల్ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కేంద్రం షరతులు పెట్టింది. రేవంత్ రెడ్డి మాపై నిందలు వేయడం దుర్మార్గం. నిరుద్యోగులను రెచ్చగొట్టి ఓట్లు దండుకున్నారు. తప్పుడు ప్రచారాలు చేస్తే ఊరుకోం. సైనిక్ స్కూల్ కోసం కొట్లాడాం.. సాధించాం. డిఫెన్స్ భూముల కోసం కేటీఆర్ ఎంతో శ్రమించారు. మా కృషితో వచ్చిన భూముల ను మీ గొప్పలుగా చెప్పుకున్నారు. మేం చేసిన శ్రమంతా మినిట్స్ బుక్స్‌లో ఉంటుంది. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని వినోద్ కుమార్ స్పష్టం చేశారు.

# కార్మికుల తీవ్ర ఇబ్బందులు

**కరీంనగర్ విద్యానగర్,నేటిధాత్రి:**
ప్రభుత్వ దవాఖానాల్లో )పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని మంగళవారం కరీంనగర్ ప్రభుత్వ దవాఖాన ఎదుట కార్మికులు ధర్నా చేశారు. వరర్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన ధర్నాలో గౌరవ అధ్యక్షుడు బండారి శేఖర్ మాట్లాడారు. ప్రభుత్వ దవాఖానాల్లో పనిచేస్తున్న సానిటేషన్, పేషెంట్ కేర్, సెక్యూరిటీ గార్డు కార్మికులు రెండు నెలలుగా వేతనాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.
ఇంటి అద్దెలు చెల్లించలేకపోతే యజమానులు ఖాళీ చేయాలని అంటున్నారని వాపోయారు. ఇతర కిరాణ సరకులకు తీవ్ర ఇబ్బందులు ఎదురొంటున్నట్లు చెప్పారు. తక్షణమే పెండింగ్‌లో ఉన్న రెండు నెలల వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికుల వేతనాలకు సంబంధించిన బడ్జెట్ 542 పడకలకు ఉంటే 332 పడకలకు మాత్రమే బిల్లు రావడం ఏంటో అర్థం కావడం లేదని, దీనికి కారకులపై చర్యలు తీసుకోవాలని, తక్షణమే కార్మికుల వేతనాల బడ్జెట్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని, లేనిపక్షంలో కలెక్టరేట్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ ధర్నాలో ప్రభుత్వ దవాఖాన వరర్స్, ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు పీ అరుణ్, ఉపాధ్యక్షులు కళావతి, యూత్ లీగ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రినేత, శానిటేషన్, పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, 100 మంది కార్మికులు పాల్గొన్నారు.

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999